జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 21 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 136 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: పాడ్యమి - 11:53:40 వరకు నక్షత్రంపుష్యమి - 21:47:53 వరకు కరణంబవ - 11:53:40 వరకు, బాలవ - 22:21:00 వరకు పక్షంశుక్ల యోగంహర్షణ - 08:04:35 వరకు, వజ్ర - 28:30:30 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 37కు పెంపు

**లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి అర్జున్ రామ్‌పాల్**

న్యూఢిల్లీ,జులై 20(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను మరోసారి పెంచేందుకు కేంద్రం సిద్ధమైంది. దీనికోసం రూపొందించిన బిల్లును కేంద్రం లోక్‌సభలో సోమవారం ప్రవేశపెట్టింది. సుప్రీంకోర్టు

## నేడు, రేపు బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలిరానున్న భక్తులు**

**ట్రాఫిక్ డైవర్షన్ ప్రకటించిన పోలీసులు**

హైదరాబాద్,జూలై20(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆషాడం బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని బల్కంపేట ఎల్లమ్మ

మిగతా 2లో..

# ఢిల్లీ రణరంగం

## ఉద్రిక్తంగా చలో పార్లమెంట్ పిలుపు



- సిజెపి కార్యకర్తల రాకతో పార్లమెంట్ వద్ద ఉద్రిక్త
- పోలీస్ బారికేడ్లను దాటుకుని వచ్చిన వేలదిమంది
- ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసుల లాఠీఛార్జి
- భాష్పవాయువు గోళాలను ప్రయోగించిన పోలీసులు
- పోలీసుల లాఠీలకు బెదరని యువకుడు
- కొట్టండి సర్ అంటూ.. గట్టిగా అరుస్తూ నిరసన

న్యూఢిల్లీ,జూలై20(ప్రజాజ్యోతి): దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్-యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ మద్దతు దారులు బారికేడ్లను తోసుకొని పార్లమెంట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా

**దేశ రాజధాని ఢిల్లీ వేదికగా పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ఊహించని రీతిలో రణరంగం నెలకొంది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రశ్నాపత్రాల లీకేజీలు, సీబీఎస్ఈ మూల్యాంకనాల్లో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన చలో సంసద్ పార్లమెంట్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జంతర్ మంతర్ వద్ద ప్రారంభమైన నిరసన ప్రదర్శన పార్లమెంట్ వైపు దూసుకురావడంతో ఢిల్లీ పోలీసులు వారిని అడ్డుకునేందుకు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నిరసనకారులకు, భద్రతా దళాలకు మధ్య తీవ్ర తోపులాట జరగడంతో పరిస్థితి ఒక్కసారిగా అదుపు తప్పింది.**

## జెపి నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ

- పరీక్షల నిర్వహణ లోపాలపై ప్రశ్నలు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టు
- పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేత
- దీక్ష విరమిస్తున్నట్లు సోనమ్ వాంగ్‌చుక్ వెల్లడి
- అమిత్ షాతో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ



న్యూఢిల్లీ,జూలై20(ప్రజాజ్యోతి): నీట్, ఇతర పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన ఓ లేఖను ఆయనకు అందజేశారు. సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా సుమారు పది నిమిషాల పాటు నడ్డాతో భేటీ అయ్యారు. వారి డిమాండ్లను పరిశీలించి, ప్రభుత్వంలోని

మిగతా 2 లో..




ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో

# ప్రాధాన్యం

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

- ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ
- రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం
- ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పథకంపై వివరణ
- నకిరేకల్ వాసి నాగరాజుకు లక్ష బహుమానం

హైదరాబాద్,జూలై20(ప్రజాజ్యోతి): క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు.

మిగతా 12 లో..




మేడిగడ్డ మరమ్మతులకు

# రంగం సిద్ధం..

**చివరి దశకు చేరుకున్న బ్యారేజీ పరీక్షలు**

- నిపుణుల నివేదికల ఆధారంగా పునరుద్ధరణ
- భద్రతా అనుమతుల తర్వాతే బ్యారేజీల నిర్వహణ
- శాస్త్రీయ విధానంతో బ్యారేజీల పునరుజ్జీవనం
- కాళేశ్వరం పునరుద్ధరణపై మంత్రి ఉత్తమ్ వెల్లడి



హైదరాబాద్,జూలై 20(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బ్యారేజీలపై నిర్వహిస్తున్న సమగ్ర శాస్త్రీయ పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయని, వాటి ఆధారంగా మరమ్మతులు, పునరుద్ధరణకు అవసరమైన డిజైన్ల రూపకల్పన జరుగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బ్యారేజీల పునరుద్ధరణలో ప్రభుత్వం పూర్తిగా శాస్త్రీయ విధానాన్నే అనుసరిస్తోందని స్పష్టం చేశారు. నిపుణులు భద్రతపై పూర్తి స్థాయిలో ధ్రువీకరించే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకురాబోమని వెల్లడించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ , నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్

మిగతా 12 లో..




## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

- దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
- విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూలై20(ప్రజాజ్యోతి): పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా

మిగతా 2 లో..

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

**నీట్, అయోధ్య విరాళాలపై చర్చకు విపక్షాల పట్టు**

**తొలిరోజే గందరగోళ పరిస్థితులు మధ్య వాయిదాల పర్వం**

న్యూఢిల్లీ,జులై 20(ప్రజాజ్యోతి): పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం ఏర్పడింది. విపక్ష సభ్యులు పలుమార్లు స్పీకర్ పోడియం వద్దకు చేరి నిరసన తెలిపారు. దీంతో వారిని స్పీకర్ ఓంబిర్లా వారించారు. అయితే ఉభయసభలు మధ్యాహ్నం 12 గంటలకు వరకు వాయిదా పడ్డాయి. వివిధ అంశాలపై విపక్షాలు లోక్‌సభలో ఆందోళన చేశాయి. నీట్ పేపర్ లీకేజీ, అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ అంశాలపై

మిగతా 2 లో..

## సహకార బ్యాంకులో అక్రమాలు

- 12 కోట్ల మేర లూటీ వెలుగులోకి
- డిపాజిటర్ల డబ్బును మళ్లింపు
- బ్యాంకు మాజీ సీఈవో హస్తం!?
- క్లర్క్‌తో కుమ్మక్కై కోట్లు స్వాహా
- బాధితులు పెద్ద ఎత్తున ఆందోళన
- శంషాబాద్ మున్సిపాలిటీలో ఘటన



న్యూఢిల్లీ,జులై 20(ప్రజాజ్యోతి): ఇటీవల కాలంలో అక్రమాలకు అడ్డుఅదుపు లేకుండా పోతోంది. ఆఫీసర్లు, వార్డు బాయ్‌లు అనే తేడా లేకుండా దొరికిన కాడికి దోచుకుంటున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్‌లో 12 కోట్ల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. అమాయక ప్రజల డబ్బులు దోచుకోవటంతో వారంతా ఆందోళనకు దిగారు. బ్యాంకు సీఈవో బల్లమోని యాదయ్య, క్లర్క్ సురేందర్ యాదవ్ కుమ్మక్కై డిపాజిటర్ల డబ్బును అక్రమంగా మళ్లించినట్లు ఆరోపణలు చేస్తున్నారు. 2008 నుంచి 2011 వరకు బ్యాంకులో 12 కోట్ల

మిగతా 12 లో..

## డెంగ్యూ వ్యాక్సిన్‌కు భారత్ ఆమోదం

**వ్యాక్సిన్ అమ్మకాలకు భారత్ గ్రీన్ సిగ్నల్!**



న్యూఢిల్లీ,జులై 20(ప్రజాజ్యోతి): భారతదేశంలో డెంగ్యూ నియంత్రణలో కీలక మలుపు తిరిగింది. జపాన్‌కు చెందిన ప్రముఖ ఔషధ సంస్థ టకేడా అభివృద్ధి చేసిన క్యూడెంగా డెంగ్యూ వ్యాక్సిన్‌కు భారత ఔషధ నియంత్రణ సంస్థ ఆమోదం తెలిపింది. దీంతో దేశంలో నియంత్రణ అనుమతి

మిగతా 12 లో..

## త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్ మృతి

**అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు వెల్లడి**

అగర్తలా,జులై 20(ప్రజాజ్యోతి): త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు . అగర్తలా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని ఆఫీస్ బాత్రూంలో అపస్మాకర స్థితిలో ఉన్న ఆయన్ను గుర్తించిన సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మరణించినట్లు సమాచారం. ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించి ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ఘటన గురించి తెలియగానే ముఖ్యమంత్రి మాణిక్ సాహా డీజీపీ కార్యాలయానికి వెళ్లారు. అనురాగ్ ధన్‌ఖడ్ 1994 బ్యాచ్‌కు చెందిన త్రిపుర క్యాడర్ ఐపీఎస్. డీజీపీ

మిగతా 12 లో..

## ఊహించని పరిణామం

- జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల వ్యవహారం
- ట్రైనీ ఐపిఎస్‌ను సస్పెండ్ చేస్తూ.. ఆదేశాలు జారీ
- ఆత్మహత్యకు యత్నంచిన ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి
- ఆమెవి అన్నీ తప్పుడు ఆరోపణలే..: ఉదయ్ కృష్ణారెడ్డి
- రిలేషన్ షిప్‌లో ఉన్నామని సూసైడ్ నోట్‌లో వెల్లడి



హైదరాబాద్,జూలై20(ప్రజాజ్యోతి): లైంగిక ఆరోపణల నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారం ఉత్కంఠగా మారింది. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కేసులో ఊహించని పరిణామం ఎదురైంది. ఓ వైపు ఆయనను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకోగా,మరోవైపు ఆయన ఆత్మహత్యకు పాల్పడగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

మిగతా 12 లో..

# సంపాదకీయం

## ప్రజాగొంతుకపై అంకుశం!

దేశంలో ఆందోళనలను పట్టించుకునేందుకు పాలకులకు తీరిక లేకుండా పోయింది. కేంద్రంలోని ప్రభుత్వమైనా, రాష్ట్రాల్లోని వివిధ పార్టీల నేతృత్వంలో ఉన్న ప్రభుత్వాలకైనా ఇది కనపడడం లేదు. అన్నా హజారే లాంటి వారు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే స్థితిలతో పాలకులు లేరు. రాజకీయ అవినీతిపై ఆయన యుద్దం చేస్తున్నా, ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. తాజాగా సామాజిక కార్యకర్త, విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఇరవైరోజులుగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ దగ్గర ఆమరణ దీక్షలో ఉన్నారు. ఆయన ఎందుకు దీక్ష చేస్తున్నారు..ఎందుకు నిరసనలకు దిగారన్న కనీస ఆలోచన కూడా చేసే పరిస్థితిలో కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం లేదు. ఎన్‌డిఎకు మద్దతు ఇస్తున్న పార్టీలు కూడా కిమ్మనడం లేదు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యంలో పనికిరాదు. మొత్తంగా పోటీ పరీక్షల విశ్వసనీయత దెబ్బతినివున్న పరిస్థితుల్లో ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్న సంస్కరణలపై మాట్లాడటా నికీ, తగిన చర్యలు చేపట్టడానికీ ప్రభుత్వానికి అభ్యంతరం ఉండనక్కరలేదు. ప్రజల పక్షాన నిరశనలు, ఉద్యమాలు చేయడం వాంగ్‌చుక్‌కు కొత్తకాదు. రేపోమాపో ఆయన దీక్ష విరమించినా ఎవరూ దానిని వైఫల్యంగా భావించరు. కానీ, నెలన్నరనుంచి సాగుతున్న ఈ ఉద్యమాన్ని బేఖాతరు చేయడం ప్రభుత్వానికి అప్రదిష్ఠతెస్తుంది, మానవత్వం, జవాబుదారీతనం కొరవడ్డాయన్న అభిప్రాయానికి తావిస్తుంది. శాంతియు తంగా సాగుతున్న నిరసనను అలాగే ముగిసేట్టు చూడాల్సిన బాధ్యత ఇరుపక్షాలపైనా ఉంది. కొందరు నిస్వార్థ పరులు దేశం కోసం ఏదో చేయాలన్న తపనలో ఉంటారు. వారు తమ ఆకాంక్షను నిరసలన ద్వారా తెలియచేస్తారు. వాటిని గుర్తించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదు. తాజాగా సోనమ్ వాంగ్ చుక్ దీక్ష ఈ కోవలోకే వస్తుంది. నీట్ తప్పిదాలకు బాధ్యత వహిస్తూ కేంద్రవిద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో వాంగ్‌చురక్ దీక్షకు దిగారు. నిజానికి సోనమ్ ను పిలిచి మాట్లాడవచ్చు. లూఏదా ఆయన దీక్షను విరమించేలా, ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించ వచ్చు. కానీ ప్రభుత్వం అలా చేయకుండా యాన దీక్ష భగ్నానికి యత్నించింది. అంటే దీక్షలను కూడా తట్టుకునే స్థితిలో పాలకులు లేరని గుర్తించాలి. 1984లో లద్దాఖ్ వాసులకు ఎస్టీ హోదా ఇవ్వాలంటూ వాంగ్‌చుక్ తండ్రి వాంగ్యాల్ ఇలాగే దీక్షకు దిగితే నాటి ప్రధాని ఇందిరాగాంధీ స్వయంగా లెహ్ వెళ్ళి, డిమాండ్లు నెరవేరుస్తానని హామీ ఇచ్చి దీక్ష విరమింపచేసిన విషయం మరచిపోరాదు. 2011లో సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే దీక్ష సందర్భంలోనూ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మానవతా దృక్పథంతో వ్యవహరించారు. అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ చర్చించడం ద్వారా పెద్దమనసు చాటుకున్నారు. వాంగ్‌చుక్ ఈ దీక్షకు దిగడానికి బీజేపీమీద ఆయనకు ఉన్న పాతకక్షలే కారణమంటూ కొన్ని హిందీ చానెళ్ళలోనూ, సోషల్ మీడియాలోనూ బురదజల్లే పని జోరుగా సాగడం దారుణం కాక మరోటి కాదు. ఆయన ఆరోగ్యం తీవ్రంగా క్షీణించిందని, పదికేజీలకు పైగా బరువు తగ్గారని, దీక్షసాగితే కీలక అవయవాల పై దుష్ప్రభావాలు తప్పవని వైద్యబృందం హెచ్చరించడంతో పోలీసులు ఆయనను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఈ పనిచేసే ముందు వాంగ్‌చుక్‌తో మాట్లాడివుంటే పాలక పార్టీ పెద్దల గౌరవం తగ్గేది ఏమీ లేదు.. ఆయన ప్రాణానికి ప్రమాదం ఉన్నది కనుక, దీక్ష విరమింపచేయా లంటూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేస్తూ, ప్రతీ పౌరుడి ప్రాణమూ విలువైనదేనని, వాంగ్‌చుక్‌కు ప్రభుత్వ వైద్యులతో నిరంతర పరీక్షలు నిర్వహిస్తూ, వైద్యపరమైన చర్యలన్నీ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఆయనతోపాటుగా ఆమరణదీక్షలో ఉన్న ముగ్గురు విద్యార్థినేతల ఆరోగ్యం బాగా దిగజారిందని, తక్షణమే దీక్షవిరమించాల్సిందిగా ఒకరిని వైద్యులు హెచ్చరించినట్టుగా వార్తలు వస్తున్నాయి. వాంగ్‌చుక్ మాత్రం తాను బయటకు బలహీనంగా కనిపిస్తున్నా, లోన గట్టిగానే ఉన్నానని హామీ ఇస్తున్నారు. తనను దీక్ష విరమించుకోవాలని ఒత్తిడి చేయవద్దని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వాంగ్‌చుక్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా, పార్లమెంట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభిం అయినా, ఎన్‌డిఎ పక్షనేతలు ఎవ్వరు కూడా వాంగ్‌చుక్‌ను పలకరించలేదు. ఆయన పక్షాన నిలవడానికి వారికి ధైర్యం లేకుండాపోయింది. దీక్షాస్థలిని సందర్శించి మద్దతు ప్రకటిస్తున్న ప్రముఖులు, నేతలు లేకపోలేదు. కొందరు స్వయంగా వచ్చి సంఘీభావం ప్రకటిస్తే, బీజేపీ ప్రభుత్వ కఠినవైఖరిని పలు వేదికలద్వారా మరికొందరు ప్రశ్నిస్తున్నారు. నీట్ వైఫల్యం మీద స్వయంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ, ధర్మేంద్రప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ, కాస్తంత ఆలస్యంగానైనా వాంగ్‌చుక్ పక్షాన మాట్లాడుతోంది. ఇకపోతే లద్దాఖ్‌కు రాష్ట్రహోదా, ఆరో షెడ్యూల్ రక్షణల కోసం గత ఏడాది వాంగ్‌చుక్ సుదీర్ఘపోరాటం చేసినప్పుడు కూడా ప్రభుత్వం ఏమాత్రం లక్ష్యపెట్టలేదు. పైగా, హింసను ప్రేరేపించారన్న ఆరోపణలతో, ఆయన మీద జాతీయ భద్రతాచట్టాన్ని ప్రయోగించి, జైల్లో పడేశారు. 170 రోజులు జైల్లో ఉన్నాక, సుప్రీంకోర్టులో కేసు చివరివిడత విచారణకు రెండురోజుల ముందు ప్రభుత్వం ఆయనను విడుదలచేసింది. దానితోపాటు, ఆయనను అరెస్టుచేయడానికి ప్రాతిపదికలుగా వాడిన పాకిస్థాన్‌తో సంబంధాలు, అనుమానస్పద విదేశీపర్యటనలు, అక్రమ విరాళాల సేకరణ ఇత్యాది ఆరోపణలను కూడా గాలికి వదిలేసింది. ఓ రకంగా ప్రజల గొంతుకపై పాలకులు అంకుశం దింపుతున్నారు. తాముకోరుకున్నట్లుగా పాలన సాగిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించడం లేదు. ఇందుకు తాజా ఘటనలే నిదర్శనం.

## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

మొదటిపేజీ తరువాయి..

నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.




## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

విపక్ష సభ్యులు నినాదాలు చేశాయి. ప్రశ్నోత్తరాల సమయాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. కానీ విపక్ష సభ్యులు మాత్రం తమ నినాదాలను ఆపలేదు. దీంతో స్పీకర్ ఓం బిర్లా అసహనానికి గురయ్యారు. సభలో మొదటి రోజే ఇలా సాగితే అది చెడు సంప్రదాయాన్ని సూచిస్తుందని అన్నారు. ఆయన సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. ఇక రాజ్యసభలోనూ ఇదే తరహా సీన్ రిపీటైంది. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై విపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే మాట్లాడారు. నీట్ ఎగ్జామ్ స్కాండిల్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారని, విద్యార్థులు నీట్ పరీక్ష పట్ల ఆందోళనకరంగా ఉన్నారని, లక్షలాది మంది పిల్లల భవిష్యత్తు గురించి తాను మాట్లాడబోతున్నట్లు చెప్పారు. నీట్ పరీక్ష లీకేజీ నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నారని, కానీ ఆ విద్యార్థులపై ప్రభుత్వం లాఠీఛార్జ్ చేస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థులు స్వరాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం బలగాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల్ని చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్‌కు తెగించారని ఖర్గే ఆరోపించారు. ఈ క్రమంలో రాజ్యసభ కూడా వాయిదా పడింది. తిరిగి ప్రారంభం అయినా అదే పరిస్థితి నెలకొనడంతో మధ్యాహ్నం 2.30 గంల వరకు ఉభయసభలు వాయిదా పడ్డాయి.



# ఢిల్లీ రణరంగం

మొదటిపేజీ తరువాయి..

చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు పెద్దఎత్తున మోహరించాయి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్డు మార్గంలో ఈ ఘటన జరిగింది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో ఆందోళనకారుల్ని పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ.. పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారుల్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీసు స్టేషన్ వద్ద బారికేడ్లు పెట్టి నిరసనకారుల్ని ముందుకు కదలకుండా చేశారు. అయినా తోసుకుని రావడంతో భద్రతా బలగాలు లాఠీఛార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడ్డారు. సైట్ వద్దే వారికి ప్రథమ చికిత్స అందించారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను బ్లాక్ చేశారు. ఐటీవో, సెంట్రల్ ఢిల్లీ రూట్లో ఇది కీలకమైన ప్రదేశం. పార్లమెంట్, జంతర్ మంతర్ ఈ మార్గంలోనే ఉన్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై లాఠీఛార్జ్ జరిగినట్లు తెలుస్తోంది. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. పోలీసులకు, సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. సుమారు 15 మంది ఆందోళనకారు లను అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే నిరసనకారులను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, సీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా దళాలు లాఠీఛార్జ్ చేశాయి. పలువురిని అరెస్టు చేశారు. మరోవైపు, ఇప్పటికే పార్లమెంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మూసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను కూడా మూసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎక్కడికక్కడ విద్యార్థులను అడ్డుకొనేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ.. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకొని పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పలువురు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం.

అక్రమాలపై పోరాడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)కి చెందిన నిరసనకారుడు భద్రతా దళాల లాఠీలకు ఏమాత్రం భయపడలేదు, బెదరలేదు. పైగా 'నన్ను కొట్టండి సర్, కొట్టిండి' అని గట్టిగా అరిచాడు. దీంతో భద్రతా సిబ్బంది షాక్ అయ్యారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నీట్ అక్రమాలపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సీజేపీ కార్యకర్తలు నిరసన కొనసాగిస్తున్నారు. కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడంతో సీజేపీ కార్యకర్తలు ర్యాలీగా అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పార్లమెంట్ వైపు దూసుకెళ్తున్న వారిని అడ్డుకునేందుకు భద్రతా దళాలు ప్రయత్నించాయి. సీజేపీ కార్యకర్తలను నిలువరించేందుకు లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పాయువు ప్రయోగించారు. ఈ నేపథ్యంలో కొందరు నిరసకారులు అక్కడి నుంచి కాస్త దూరంగా పరుగెత్తారు. అయితే ఒక నిరసకారుడు మాత్రం భద్రతా దళాల లాఠీఛార్జ్‌కు భయపడలేదు. అతడు ఏమాత్రం బెదరలేదు. పైగా లాఠీ దెబ్బలను ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యాడు. లాఠీలు ఝులిపిస్తున్న భద్రతా సిబ్బందితో 'నన్ను కొట్టండి సర్, కొట్టిండి' అని గట్టిగా అరిచాడు. దీంతో భద్రతా సిబ్బంది షాక్ అయ్యారు. కొంతసేపు అలాగే ఉండిపోయారు. ఇంతలో పక్కనే ఉన్న కొందరు భద్రతా సిబ్బంది జోక్యం చేసుకున్నారు. ఆ నిరసకారుడిని అక్కడి నుంచి వెనక్కి తీసుకెళ్లారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పలువురు రాజకీయ నేతలు, నెటిజన్లు దీనిపై స్పందించారు. 'తమ హక్కులు, ఉపాధి, దేశ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు యువత ఎప్పుడు వీధుల్లోకి వచ్చినా అణచివేత, భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాలకవర్గం పాల్పడుతుంది. లాఠీలు, బారికేడ్లు, పోలీసుల రక్షణ వెనుక ప్రభుత్వం ఇంకెంతకాలం దాక్కుంటుంది?' అని 'ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ' జాతీయ నాయకుడు ధీరజ్ గుర్జార్ ప్రశ్నించారు.



# బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి

హైదరాబాద్,జూలై 20(ప్రజాజ్యోతి): బాన్సువాడలో కుడితిలో పడిన ఎలుకలా పోచారం పరిస్థితి తయారైంది. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా ఆయన ఓడిపోవడం ఖాయం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎలక్షన్స్ ఎప్పుడు వచ్చినా బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన మోరీల్ శ్రీనివాస్ రావు, పలువురు నాయకులు తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. గతంలో బాన్సువాడలో గులాబీ జెండాను ఎగురవేశాం. పెద్దాయన పోచారంను గెలిపిస్తే పోయి పోయి మునిగిపోయే పడవ కాంగ్రెస్ పార్టీలో చేరిండని ఎద్దేవా చేశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరి కుడిదిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నడు. ఈ సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బాన్సువాడలో మరోసారి గులాబీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఆయన అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ తరపున గెలిచి పార్టీ మారారని, ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి కూడా బాగోలేదని ఆయనకు అర్థమైందన్నారు. ఈ గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పార్టీ మారనని చెప్పిన పోచారం చివరకు మాట తప్పి పార్టీ మారారని ఆరోపించారు. స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు తాను ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకునే పరిస్థితి కూడా లేదని ఎద్దేవా చేశారు. పోచారం తన రాజకీయ భవిష్యత్తును తానే సమాధి చేసుకున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కూడా కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా చేతులెత్తేశారని ఆరోపించారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి కూడా అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఏ సభ పెట్టినా కేసీఆర్‌ను విమర్శించడమే సీఎం పనిగా మారిందన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, షాపుల్లో ఎరువుల సంచులు లేకపోతే యాప్‌లో కనిపించినా ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ఢిల్లీకి పంపేందుకు సంచులు ఉంటున్నాయని, కానీ రైతులకు మాత్రం అందడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పిల్లర్లు కుంగి 31 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు మరమ్మతులు ఎందుకు చేపట్టలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి ప్రతిరోజూ నీరు కిందకు వెళ్తున్నా పంపింగ్ చేయడం లేదన్నారు. రిజర్వాయర్లు డెడ్ స్టోరేజ్‌కు వెళ్తే ప్రభుత్వం మాత్రం 'కోల్డ్ స్టోరేజ్'లోకి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం అవసరమైతే రక్తమే కాదు ప్రాణాలు కూడా ఇస్తామని బీఆర్ఎస్ ఎప్పుడూ చెప్పిందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కూడా ప్రస్తుత ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 37కు పెంపు

మొదటిపేజీ తరువాయి..

(నంబర్ ఆఫ్ జడ్జెస్) అమెండ్‌మెంట్ బిల్, 2026ను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్‌పాల్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనిప్రకారం ఇప్పటికే ఉన్న సుప్రీంకోర్టు యాక్ట్, 1956ను మార్చనున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలి రోజే కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టడం విశేషం. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 33 మంది జడ్జీలున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 37కు పెరుగుతుంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో నీట్ యూజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే ప్రభుత్వం ఈ బిల్లును కేంద్రం సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు కొత్తదేం కాదు. దీనిపై కేంద్రం గతంలోనే ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనికి రాష్ట్రపతి కూడా ఇంతకుముందే ఆమోదం తెలిపారు. ఈ ఆర్డినెన్స్ ప్రకారం సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను 37కు పెంచుకోవచ్చు. అయితే, దీన్ని పూర్తిస్థాయి చట్టంగా తీసుకురావాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. అందుకోసమే బిల్లును రూపొందించి, ప్రవేశపెట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 ప్రకారం సుప్రీకోర్టు జడ్జీల సంఖ్యను చట్టం ద్వారా పార్లమెంటే నిర్ణయించవచ్చు. దీనికోసం సాధారణ మెజారిటీ ఉంటే చాలు. ఇతర రాజ్యాంగ సవరణ చట్టాలలాగా మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం లేదు. దీంతో ఈ బిల్లు త్వరగానే ఆమోదం పొందే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఇప్పుడు సుప్రీంకోర్టుకు 37 మంది జడ్జీలు ఉంటారు. అదనంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కూడా. సీజేఐతో కలిపితే మొత్తం 38 మంది జడ్జీలు అవుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 32 మంది జడ్జీలు పని చేస్తున్నారు. ఎన్‌డీయే ప్రభుత్వం గతంలో 2019లోనే జడ్జీల సంఖ్యను ఒకసారి పెంచింది. ఇప్పుడు మరోసారి పెంచేందుకు సిద్ధమైంది. భారత సుప్రీంకోర్టు జడ్జీలకు సంబంధించి గతంలో ఉన్న సంఖ్య ఇది. 1956లో సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 10 మంది జడ్జీలు ఉండేవారు. ఆ తర్వాత దీన్ని 1960లో 13కు పెంచింది అప్పటి కేంద్ర ప్రభుత్వం. ఆ తర్వాత 1977లో 17కు, 1986లో 25కు, 2008లో 30కి, 2019లో 33కు పెంచారు.

## నేడు, రేపు బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

మొదటిపేజీ తరువాయి..

కళ్యాణోత్సవం, రథోత్సవం.. మంగళవారం, బుధవారం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా పోటెత్తనున్నారు. ఈ నేపథ్యంలో బల్కంపేట పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసి పోనుంది. దాంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను మరో మార్గంలో మళ్లిస్తామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ వెల్లడించారు. గ్రీన్‌ల్యాండ్స్, సత్యం థియేటర్ నుంచి బల్కంపేట, ఫతేనగర్ వైపు వెళ్లే వాహనాలు ఎస్‌ఆర్ నగర్ టి జంక్షన్, బీకే గూడ మీదుగా సనత్‌నగర్ వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. ఫతేనగర్ ఫ్లై ఓవర్ నుంచి బల్కంపేట వైపు వాహనాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. కట్టమైసమ్మ గుడి, బేగంపేట వైపు మళ్లిస్తామని పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్స్ - ఫుడ్ వరల్డ్ నుంచి బల్కంపేట వైపు వాహనాలకు నో ఎంట్రీ అని చెప్పారు. బేగంపేట, కట్టమైసమ్మ ఆలయం నుంచి బల్కంపేట వైపు వచ్చే ట్రాఫిక్‌ను సత్యం థియేటర్, మైత్రీవనం వైపు మళ్లిస్తామని అన్నారు. ఎస్‌ఆర్ నగర్ టి జంక్షన్ నుంచి ఫతేనగర్ వరకు ఉన్న చిన్న సందులు అన్నీ మూసివేస్తామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఆర్ అండ్ బీ కార్యాలయం, జిహెచ్‌ఎంసి గ్రౌండ్, నేచర్ క్యూర్ హాస్పిటల్ వద్ద సౌకర్యం కల్పించామని వివరించారు. ఈ ప్రాంతం వైపు వచ్చే వారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని వాహనదారులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

విపక్ష సభ్యులు నినాదాలు చేశాయి. ప్రశ్నోత్తరాల సమయాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. కానీ విపక్ష సభ్యులు మాత్రం తమ నినాదాలను ఆపలేదు. దీంతో స్పీకర్ ఓం బిర్లా అసహనానికి గురయ్యారు. సభలో మొదటి రోజే ఇలా సాగితే అది చెడు సంప్రదాయాన్ని సూచిస్తుందని అన్నారు. ఆయన సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. ఇక రాజ్యసభలోనూ ఇదే తరహా సీన్ రిపీటైంది. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై విపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే మాట్లాడారు. నీట్ ఎగ్జామ్ స్కాండిల్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారని, విద్యార్థులు నీట్ పరీక్ష పట్ల ఆందోళనకరంగా ఉన్నారని, లక్షలాది మంది పిల్లల భవిష్యత్తు గురించి తాను మాట్లాడబోతున్నట్లు చెప్పారు. నీట్ పరీక్ష లీకేజీ నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నారని, కానీ ఆ విద్యార్థులపై ప్రభుత్వం లాఠీఛార్జ్ చేస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థులు స్వరాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం బలగాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల్ని చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్‌కు తెగించారని ఖర్గే ఆరోపించారు. ఈ క్రమంలో రాజ్యసభ కూడా వాయిదా పడింది. తిరిగి ప్రారంభం అయినా అదే పరిస్థితి నెలకొనడంతో మధ్యాహ్నం 2.30 గంల వరకు ఉభయసభలు వాయిదా పడ్డాయి.



## గుంతలు పూడ్చండి... ప్రాణాలు కాపాడండి....



**నేరడిగొండ, జూలై 20 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని వాంకిడి జాతీయ రహదారి బ్రిడ్జి సమీపంలో రహదారి తీవ్రంగా దెబ్బతిని పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో ఈ గుంతల్లో నీరు చేరి, ఎక్కడ ఎంత లోతు గుంత ఉందో తెలియక ద్విచక్ర వాహనదారులు, ఇతర ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. చీకటి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే అధికారులు వెంటనే స్పందించి, బ్రిడ్జి పరిసరాల్లోని గుంతలను పూడ్చి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలి

- అజ్మీరా శ్యామ్ నాయక్
- ప్రత్యేక సమగ్ర సవరణ సర్వేలో ప్రజలంతా భాగస్వాములు కావాలి
- ఓటరు వివరాల సవరణకు ఎన్నికల సిబ్బందికి సహకరించాలి
- సర్ సర్వే విజయవంతానికి ప్రజల సహకారం అవసరం : అజ్మీరా శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ జులై 20 ప్రజా జ్యోతి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని వాంకిడి మండలం కమన గ్రామంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (రా×=) సర్వే కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సర్వే ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రజలందరూ సర్వేలో తప్పనిసరిగా పాల్గొని తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికీ వచ్చే ఎన్నికల సిబ్బందికి పూర్తి సహకారం అందించి అవసరమైన పత్రాలను సమర్పించాలని కోరారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు ఉండేలా చూసుకోవడం ప్రజాస్వామ్య బాధ్యత అని పేర్కొన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా సర్వేను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల్ల మంగ, వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, సర్పంచ్ సునీత,ఉపసర్పంచ్ లౌకుమార్, మండల నాయకులు మెంగాజీ, పెంటు, మాజీ సర్పంచ్ బిఎల్ఏలు గంగాధర్ రామారావు పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భవన కార్మికుల పథకాలను ప్రైవేట్‌కు అప్పగింత సరికాదు

పన్నెండో జీవోను రద్దు చేయాలి: సిఐటియు రాజేందర్




**ఆసిఫాబాద్, జులై 20 ప్రజా జ్యోతి :** భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రైవేట్ బీమా సంస్థలకు అప్పగించడం పేద కార్మికుల హక్కులను కాలరాయడమేనని సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ అన్నారు. ప్రభుత్వం వెంటనే పన్నెండో జీవోను రద్దు చేసి మండలి ద్వారానే అన్ని పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ 1996 చట్టాన్ని ఉల్లంఘించి సలహా కమిటీని నియమించకుండా ఏకపక్షంగా జీవో జారీ చేసి వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో 28.50 లక్షల మంది కార్మికుల్లో 15 లక్షల మందికే పునరుద్ధరణ చేసి ఒక్కో కార్మికుడిపై 2,309 రూపాయల చొప్పున 346 కోట్ల రూపాయలకు పైగా ప్రైవేట్ సంస్థలకు చెల్లించారని ఆరోపించారు. 13 లక్షలకు పైగా కార్మిక గుర్తింపు కార్డులు పునరుద్ధరణ కాకపోవడంతో లక్షలాది మంది వివాహ సహాయం, ప్రసూతి సహాయం, వైద్య ఖర్చులు, దహన సంస్కార సహాయం వంటి పథకాలకు దూరమయ్యారని తెలిపారు.

సహజ మరణానికి ప్రస్తుతం ఉన్న 2 లక్షల రూపాయల సహాయాన్ని 5 లక్షలకు పెంచాలని, 55 ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు 6,000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, మండలిలో పెండింగ్‌లో ఉన్న 54 వేల దరఖాస్తులకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలకిషన్, ఎస్.కె.గౌస్ బాబా, కమలాకర్, అశోక్, రవి, రామచందర్, అఫ్రోచ్ ఖాన్, నవీన్, సదయ్య, నరసయ్య, శంకర్, రావుజి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు





**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 20, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కుర్వాలంటూ గాయత్రి బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో వరుణ హోమం





**ఖానాపూర్ జూలై 20 (ప్రజా జ్యోతి) :** "కాలే వర్షంతో పర్జన్య పృథివి సస్యశాలిని "సకాలంలో వర్షాలు కురిసి భూమి సస్యశ్యామలం కావాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తూ నిర్మల్ జిల్లా ఖానాపూర్ గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మఆధ్వర్యంలో విద్యానగర్లోని బ్రాహ్మణ సంఘ భవనంలో శాస్త్ర యుక్తంగా వరుణ యాగం సోమవారం ఉదయం పరమశివుని శృతిస్తూ వేద బ్రాహ్మణులు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంక మౌనిక కౌన్సిలర్లు తొడసం ఇందిరమ్మ, నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ డిసిసి ఉపాధ్యక్షులు , రాజుర సత్యం ప్రకాష్ లతోపాటు ఖానాపూర్ తిమ్మాపూర్ గ్రామాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సతీష్ రావు దేశ్పాండే బిసి రాజన్న అంకం మహేందర్ ఎనగందుల నారాయణ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సి అనిల్ బాబు వెంకటప్పయ్య సీనియర్ పాత్రికేయులు మంత్ర రాజం దేవేందర్ సిరిపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రాంతాల్లో వర్షాలు లేక దుర్భిక్ష్యంగా ఉన్న వాతావరణం సుభిక్షంగా మారి సమిష్టి పంటలు పండి సిరి సంపదలు నెలకొల్పి రైతాంగానికి, ప్రజలకు మేలు చేయాలని వేద పండితులతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక యాగంలో పాల్గొన్న కౌన్సిలర్లు వరుణదేవుడు(వాన) తోపాటు ఇష్టదైవాలను కోరారు ఈ కార్యక్రమంలో గాయత్రి బ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి సరస్వతి అభిషేక్ శర్మ, ఉపాధక్షులు నిమ్మగడ్డ శ్రీనివాస్ శర్మ, కోశాధి కారి నిమ్మగడ్డ వెంకటేష్ శర్మ కార్యవర్గంతో పాటు వివిధ పండితులు సంతోష్ శర్మ, ప్రవీణ్ శర్మ చండీ ఉపవాసకులు విష్ణుబోట్ల కీర్తిరాఘవ శర్మ, విష్ణుబోట్ల రాజశేఖర్ శర్మ, ముత్యాల పోచమ్మ అర్చకులునిమ్మగడ్డ శరత్ శర్మ, ప్రసన్నాంజనేయ లక్ష్మీనరసింహ అర్చకులు నాగరాజు శర్మ, ప్రహ్లాద్ శర్మ,శివమ్ శర్మ తదితరులు హోమ కార్యక్రమంలో వేదమంత్రాలతో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో వర్ణయాగం పూర్తి చేశారు అనంతరం విచ్చేసిన భక్తులకు హోమ తిలకం తో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఝరి-పూనగూడ ఆశ్రమ పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం





- మొక్కలు నాటండి అవి మనకు నీడతో పాటు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తాయి.
- మొక్కలు నాటి నీరు పోస్తున్న ప్రిన్సిపల్ సరస్వతి

**అదిలాబాద్ టౌన్, జూలై 20 (ప్రజా జ్యోతి) :** తలమడుగు మండలం ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఝరిపునగూడ లో సోమవారం పర్యావరణ పరిరక్షణ, పాఠశాల అభివృద్ధే ధ్యేయంగా ఉపాధ్యాయులు అభినందనీయమైనకార్యక్రన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య విశేషాలు:మొక్కల వితరణ: పాఠశాల శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఫిజికల్ డైరెక్టర్ రాథోడ్ శ్రీనివాస్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు నిమ్మల బోజారెడ్డి కలిసి 20 మొక్కలను దాతలు (డోనర్స్) గా పాఠశాలకు అందజేశారు. అభినందనల వర్షం: పాఠశాల పచ్చదనం కోసం నిరంతరం కృషి చేస్తున్న వీరి ఉదారతను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సరస్వతి ప్రత్యేకంగా అభినందించారు. సహచర ఉపాధ్యాయుల మద్దతు : ఈ కార్యక్రమంలో పాల్గొన్న తోటి ఉపాధ్యాయులు సుంగు, రాథోడ్ కిషన్, రమేష్, పొతన్న, గంగయ్య, ఆడే ధరమ్ సింగ్, కమలాకర్, ప్రభాకర్, మరియు వార్డెన్ రాము గారు దాతలుగా నిలిచిన ఉపాధ్యాయులకు తమ హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించవచ్చని ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం పేర్కొంది.

## ప్రభుత్వం చేప, రొయ్య పిల్లలకు కొనుగోలుకు ప్రతి మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలి

- మంచిర్యాల జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో చేపల మార్కెట్లో నిర్మించాలి
- మంచిర్యాల జిల్లా కమిటీ తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం నాయకులు



**మంచిర్యాల, 20, జులై (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం చేప ,రొయ్య పిల్లలకు కొనుగోలుకు ప్రతి మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని, మంచిర్యాల జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీలు, మండల కేంద్రాలలో చేపల మార్కెట్లో నిర్మించాలని మంచిర్యాల జిల్లా కమిటీ తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం నాయకులు కోరారు. తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఏవోకు, మత్స్యశాఖ ఏడి గకి పలు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బోడెంకి చందు మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పేరుతో టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లు, అధికారులు తినంగా మిగిలింది మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంవత్సరశీ ఉచిత చాప పిల్లలకు కూడా బడ్జెట్ కేటాయించకుండా తీవ్రమైన అన్యాయం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం బడ్జెట్లో బడా పెట్టుబడిదారులకు సంపన్న వర్గాలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు వారి ప్రయోజనాలను కాపాడుతున్నాయి. మత్స్యకారులు ప్రాణాలను లెక్కచేయకుండా కోట్లాదిమంది ప్రజలకు పోషకాహారాన్ని ఈ దేశానికి రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు సంపాదించి పెడుతున్న మత్స్యకారులకు బడ్జెట్లో న్యాయంగా రావాల్సిన వాట దక్కడం లేదు. ప్రతి మత్స్య సొసైటీ జల వనరులకు సరిపడేంత చేప, రొయ్య పిల్లలకు కొనుగోలు కోసం 100 శాతం సబ్సిడీతో నేరుగా మత్స్య సొసైటీ ఖాతాలోని నగదు జమ చేయాలి. పెండింగ్లో ఉన్న ఇన్సూరెన్స్ సెక్స్ విషయం చెల్లించాలి. జిల్లాలోని కార్పొరేషన్‌లో మూడెకరాల స్థలం కేటాయించి 200 కోట్ల రూపాయలతో 10 హోల్సేల్ చాపల మార్కెట్లు, మున్సిపాలిటీలలో ఎకరా స్థలం కేటాయించి 100 కోట్ల రూపాయలతో 100 రిటైల్ చేపల మార్కెట్లు, మరియు ప్రతి మండల కేంద్రంలో చాపల మార్కెట్లో నిర్మించాలి. ఎండిపోయిన చెరువులు కుంటలకు లీజులు రద్దు చేయాలి. చెరువులు కబ్జా కాకుండా ఫెన్సింగ్ వేయాలి. మత్స్యకారులకు టూ వీలర్, ఫోర్ వీలర్, 90 శాతం సబ్సిడీతో అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచర్ల రాజేందర్ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు, బోయరి రాజకుమార్, జూనియరి నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు, మత్స్యకారుల సంఘం నాయకులు గుమ్మల శ్రీనివాస్,మొగుర్ల మహేష్, మల్లేష్, చంద్రశేఖర్ భూమయ్య, పిడుగు శ్రీనివాస్, సతీష్, రవి చిలుకయ్య, సిహెచ్ రాజ్ కుమార్, గగ్గూరు రాజన్న, నరేష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఏరియా నూతన ఏరియా ఇంజినీర్ సురేష్‌కు ఏఐటియుసి ఘన సన్మానం

**మంచిర్యాల, 20, జులై (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాకు నూతనంగా నియమితులైన ఏరియా ఇంజినీర్ సురేష్ సోమవారం ఎస్ఆర్పీ సీఎచ్పీ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, శ్రీరాంపూర్ ఏరియాలో పారిశ్రామికాభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, భద్రతా ప్రమాణాల అమలు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఏరియా ఇంజినీర్ కీలక పాత్ర పోషించాలని కోరారు. నూతన బాధ్యతల్లో సురేష్ విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ సీఎచ్పీ పిట్ కార్యదర్శి జిల్లాల రవి, సీఎచ్పీ వైస్ ప్రెసిడెంట్ సల్ల తిరుపతి, జాయింట్ సెక్రటరీ అశోక్ రెడ్డి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గజ్జి రమేశ్, సేఫ్టీ కమిటీ సభ్యులు జంగా నారాయణ, మావో, బుచన్న, శ్రీను, హుస్సేన్ నాయక్, మైన్స్ కమిటీ సభ్యులు కలమడుగు లచ్చయ్య, మంద ఓదెలు, ఎలక్ట్రికల్ ఫోర్‌మన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## ఖానాపూర్ రోడ్డు విస్తరణ పనులకై ప్రజా ఫిర్యాదుల్లో జిల్లా కలెక్టర్‌కు వినతి



**ఖానాపూర్ జూలై 20 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఖానాపూర్ పట్టణ యువకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల సందర్భంగా వినతిపత్రం సమర్పించారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు అవసరమైన నిధులను విద్యుత్ శాఖకు తక్షణమే విడుదల చేయాలని, తద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేలా రోడ్డు వెడల్పు పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసి పట్టణవాసులతోపాటు పాదాచారులకు ద్విచక్ర ఆర్టీసీ బస్సులతోపాటు ఇతర వాహన ప్రయాణికుల ప్రమాద బారిన పడకుండా చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి రాజు యాదవ్, కోరెండ్ల సుధీర్, గాంధారి నరేంద్రనాథ్, సుర శ్రీనివాస్, ముజీబ్ తదితరులు పాల్గొని కలెక్టర్ ఛాంబర్‌లో వినతి పత్రం అందజేశారు.

## టీబి ముక్త్ భారత్

ఆరోగ్యంవంతమైన రేపటి వైపు అడుగులు



**సోనాల, జూలై 20, ప్రజాజ్యోతి :** క్షయ వ్యాధి రహిత సమాజమే లక్ష్యంగా సోనాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. "టీబీని తరిమికొడదాం– ఆరోగ్యవంతమైన గ్రామాన్ని నిర్మించుకుందాం" అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన వైద్యాధికారి నవీన్ రెడ్డి మాట్లాడుతూ, టీబీ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి చెందే విధానం మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. "టీబీ అనేది భయపడాల్సిన వ్యాధి కాదు, సరైన సమయంలో గుర్తిస్తే 100% నయం చేయవచ్చు," అని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎక్స్ రే యంత్రంతో రోగులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచ్ యాల్ల బిందుజ మాట్లాడుతూ, "మన గ్రామంలో ఏ ఒక్కరికీ టీబీ సోకకూడదనే ఉద్దేశంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశాం. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండి, మన గ్రామాన్ని వ్యాధి రహితంగా మార్చుకుందాం," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డుపై నిన్నటి వరకు ఊదరగొట్టిన సంఘాలు.. ఇప్పుడు నోరు మెదపడం ఎందుకు?

- టీజీబీకేఎస్ అధ్యక్షులు కేంగర్ల మల్లయ్య
- 24 మందిని మాత్రమే అన్‌ఫిట్ చేసి యాజమాన్యం చేతులు దులుపుకుంది
- కార్మికుల ప్రయోజనాల కోసం అన్ని సంఘాలు సమిష్టిగా పోరాడాలి



**మంచిర్యాల, 20, జులై (ప్రజా జ్యోతి) :** మెడికల్ బోర్డు ఏర్పాటు విషయంలో నిన్నటి వరకు గొప్పలు చెప్పుకున్న గుర్తింపు కార్మిక సం ఘాలు, తాజాగా వెలువడిన మెడి కల్ బోర్డు ఫలితాలపై మాత్రం నోరు మెదపడం లేదని టీజీబీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేంగర్ల మల్లయ్య విమర్శించారు. ఆయన మాట్లా డుతూ, "మెడికల్ బోర్డును మా ప్రభుత్వమే సాధించిందని ఒక సంఘం, తమ సమ్మె నోటీసు కారణంగానే యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించిందని మరో సంఘం నిన్నటి వరకు ప్రచారం చేసుకున్నాయి. అయితే ఫలితాలు వెలువడిన తర్వాత కార్మికులకు జరిగిన అన్యాయంపై ఆ రెండు సంఘాలు ఎందుకు స్పందించడం లేదు?" అని ప్రశ్నించారు. మెడికల్ బోర్డు ద్వారా కేవలం 24 మంది కార్మికులను మాత్రమే అన్‌ఫిట్‌గా ప్రకటించి సింగరేణి యాజమాన్యం చేతులు దులుపుకుందని ఆయన ఆరోపించారు. ఇందులో కూడా చాలా సంవత్సరాలుగా సిక్‌లో ఉండి, గత మెడికల్ బోర్డులో హయ్యర్ రిఫరల్‌కు పంపిన 33 మంది కార్మికుల నుంచే ఎక్కువ మందిని ఎంపిక చేశారని, కొత్తగా సాధించిన ప్రయోజనం ఏముందని ప్రశ్నించారు. భూపాలపల్లి పర్యటన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ బూడిదలో పోసిన పన్నీరుగా మారిందని మల్లయ్య విమర్శించారు. అలాగే గత నెల శ్రీరాంపూర్‌లో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి, గత మెడికల్ బోర్డులకు భిన్నంగా ఈసారి కార్మికులకు న్యాయం చేస్తామని కార్మికుల సమక్షంలో ప్రకటించారని గుర్తు చేశారు. "భిన్నమైన న్యాయం అంటే ఇదేనా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్మిక సంఘాలు రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కార్మికులు ఒక దారి, కార్మిక సంఘాలు మరో దారి అనే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మరింత అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. అధికారుల సంఘాలు అనుసరిస్తున్న సమిష్టి పోరాట స్ఫూర్తిని కార్మిక సంఘాలు కూడా అవలంబిస్తేనే కార్మికులకు న్యాయం జరిగే అవకాశముందని కేంగర్ల మల్లయ్య హితవు పలికారు.

## గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలి: అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు

గద్వాల జూలై 20(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు నాణ్యంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు ఆదేశించారు.సోమవారం మల్దకల్ మండలం బిజ్జారం (పరమాల)గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తరగతి గదులు,విద్యార్థుల వసతి



గృహాలు,వంటశాల,భోజనశాల,పరిశుభ్రత,తాగునీటి సౌకర్యాలు,విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన,పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఆహార నాణ్యత, పారిశుధ్యం,తాగునీటి సౌకర్యాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి,వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్ వారి విద్యాభ్యాసం,వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్,బెడ్‌షీట్లు పంపిణీ చేసి,బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరత ప్రధాన పైప్ లికేజి

-నామమాత్రంగా మరమ్మత్తులు

-పట్టించుకోని అధికారులు

-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నాగర్ కర్నూల్ : జులై 20 (ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ మండలం గగ్గలపల్లి శివారులో ఉన్న మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ నిత్యం లీకేజీలకు గురవుతోంది.పైప్‌లైన్ పగిలిపోవడంతో వేల లీటర్ల తాగునీరు వృథాగా పోతుండటమే కాకుండా,సమీపంలోని మల్కాపూర్,పులిజాల గ్రామాలకు నీటిసరఫరా పూర్తిగా నిలిచిపోతోంది. దీంతో గ్రామ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవలే ఇదే ప్రాంతంలో పైప్‌లైన్ లీకేజీ ఏర్పడగా అధికారులు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించగా కొద్ది రోజులకే మళ్లీ అదే ప్రాంతంలో పైప్ పగిలిపోగా మరమ్మతుల నాణ్యతపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.శాశ్వత పరిష్కారం చూపకుండా తాత్కాలిక మరమ్మతులతో



కాలం గడుపుతున్నా రని ప్రజలు ఆరోపిస్తున్నారు.పైప్ లైన్ తరచూ పగిలిపోవడం వల్ల తాగునీటి సరఫరా నిలిచిపోవ డమే కాకుండా భారీగా నీరు వృథా అవుతోందని ఒక వైపు వర్షాలు లేక నీటి కొరత తీవ్రంగా ఉన్న సమయంలో ఇలా విలువైన తాగునీరు వృథా కావడంపట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పైప్‌లైన్‌ను స్పందించి పూర్తిస్థాయిలో పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం ఉన్నప్పటికీ,గగ్గలపల్లి శివారులో తరచూ జరుగుతున్న పైప్ లైన్ లీకేజీతో లక్ష్యానికి అడ్డంకిగా మారుతున్నాయి.అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్‌ను పూర్తిస్థాయిలో మరమ్మతు చేసి మల్కాపూర్,పులిజాల గ్రామాలకు నిరంతరం తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం దారుణం .

నారాయణపేట లేబర్ కార్యాలయం ముందు ధర్నా .

నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, జీవో నెంబర్ 12ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు నారాయణపేట లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు . ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం మాట్లాడుతూ సంక్షేమం బోర్డులో ఉన్న నిధులు జీవో నెంబర్ 12 ద్వారా 346 కోట్లు నిధులను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అక్రమంగా బదులు చేశారని విమర్శించారు. 2025 జూలై 24న ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పిన ప్రభుత్వం నేడు జూలై 24 వస్తే సంవత్సరం పూర్తవుతుందని ఈ సంవత్సరంలో ప్రవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను ఖర్చుపెట్టింది కేవలం 150 కోట్లు మాత్రమే 200 కోట్ల రూపాయలు మిగిల్చుకున్నారని విమర్శించారు . కార్మికులకు ఎలాంటి ఉపయోగము లేని హెల్త్ టెస్టులు నిర్వహిస్తున్నారని హెల్త్ టెస్టుల పేరుతోనో సిఎస్సి ఏజెన్సీ వారికి 700 కోట్ల రూపాయలు అక్రమంగా అప్పజెప్పారని మండిపడ్డారు . సంక్షేమం బోర్డులో ఉన్న నిధులన్నీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలి తప్ప ఇతరులకు



కాదన్న సంగతి ప్రభుత్వం గుర్తుతెరగాలని హెచ్చరించారు . నారాయణపేట ఎ ఎల్.ఓ పరిధిలో 600కు పైగా ఫైలు పెండింగ్లో ఉన్నాయని ఐదు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు కావడం లేదని విమర్శించారు. చిన్నచిన్న కారణాలతో దరఖాస్తులు వెనక్కి పంపుతున్నారని కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు . లేబర్ అధికారుల తీరు మారకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ అనంతరం వివిధ డిమండ్లతో కూడుకున్న వినతిపత్రం కలెక్టరేట్ కు వెళ్లి అదనపు కలెక్టర్ శ్రీను గారికి అందజేసారు . కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బొమ్మన్‌పాడ్ బలరామ్ నర్సింలు హనుమంతు సిపిఎం సోషల్ మీడియా కన్వీనర్ సోఫీ మజార్ హుస్సేన్ సిఐటియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అగ్రికల్చర్ కంటే హార్టికల్చర్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి

- ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి
- నీటి వనరులను పొదుపుగా వినియోగించడం అందరి బాధ్యత: డా. జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూలై 20 (ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు సాంప్రదాయ వ్యవసాయం (అగ్రికల్చర్) కంటే ఉద్యాన పంటల (హార్టికల్చర్) సాగుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఎల్‌నినో నిపుణుల కమిటీ అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎల్‌నినో పరిస్థితులు, ఋతు సంబంధ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ... వర్షాభావ పరిస్థితులను దృష్టిలో




ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను రైతులు ఎంచుకునేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున వరి సాగును వీలైనంత వరకు తగ్గించి ఉద్యాన పంటలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే అవకాశం ఉన్నందున ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పనులు చేపట్టి అవసరమైతే సాధారణ పరిస్థితుల కంటే ఎక్కువ రోజులు ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను కోరారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, చెరువులు, కుంటలు, కాలువలను సంరక్షిస్తూ వర్షపు నీటిని నిల్వ చేసుకునే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పశువులకు తాగునీరు, మేత కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసి మేత విత్తనాలను రైతులకు అందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో నీటి నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టడంతో పాటు విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చన్నారు. రైతులు పంట బీమా పథకాలలో నమోదు చేసుకోవడం, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలపై ప్రజల్లో అవగాహన పెంచి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొని రాష్ట్ర అభివృద్ధిని కొనసాగించవచ్చని చిన్నారెడ్డి అన్నారు. సమీక్ష సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 15 ఫిర్యాదుల స్వీకరణ-సత్వర పరిష్కారానికి ఎస్పీ ఆదేశాలు

గద్వాల జూలై 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి): 9జోగుళాంబ గద్వాల జిల్లా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సర్కిల్ అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 15 ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి,బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.పోలీసు అధికారులు, సిబ్బంది పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,వారి వినతులను స్వీకరించి,అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.దీంతో ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుం




దని అన్నారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి,వాటి పరిష్కార ప్రక్రియను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారం వేగవంతమవుతుందని పేర్కొన్నారు.సోమవారం స్వీకరించిన 15 ఫిర్యాదుల్లో కంది పంట ధ్వంసానికి సంబంధించినది ఒకటి,పాస్‌పోర్టు పోగొట్టుకున్న విషయానికి సంబంధించినది ఒకటి,గొడవలకు సంబంధించినది ఒకటి, భూ వివాదాలకు సంబంధించినవి ఏడు,ఇతర వ్యక్తిగత సమస్యలకు సంబంధించినది ఒకటి,ఇతర అంశాలకు సంబంధించినవి నాలుగు ఉన్నాయి.

## "ఎస్ఐఆర్‌లో వేగం పెంచండి.. అర్హులందరికీ ఓటు నమోదు"

- వెనుకబడిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- బీఎల్‌వోలు, బీఎల్ఏ-2లు సమన్వయంతో పనిచేయాలని శత్రురావు బుజ్జి సూచన

వనపర్తి, జూలై 20 (ప్రజాజ్యోతి): ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)



ప్రక్రియను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు అసెంబ్లీ ఇన్‌చార్జి శత్రురావు బుజ్జి సూచించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో ఆయన ప్రక్రియ అమలుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్యతో కలిసి గ్రామాలవారీగా ఎస్ఐఆర్ పురోగతి, డిజిటలైజేషన్ నివేదికలను పరిశీలించారు. కొన్ని గ్రామాల్లో ప్రక్రియ మందకొడిగా సాగుతున్నట్లు గుర్తించి, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బీఎల్‌వోలు, బీఎల్ఏ–2లు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వలస వెళ్లిన ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన నమోదు ప్రక్రియ పూర్తి చేయించాలని, అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయడంతో పాటు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ఎస్ఐఆర్ నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం హెల్ప్‌డెస్క్‌లను పరిశీలించి, నేరుగా ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి డిజిటలైజేషన్ కోసం బీఎల్‌వోలకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు కదిరే రాములు, అధికార ప్రతినిధులు శరవంద, బి. కృష్ణ, కౌన్సిలర్లు పరశురాం, పీతంబర్, మహమ్మద్ నిరంజన్ (బాబా) తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలి

- శాఖల పనితీరుపై మంత్రి సమగ్ర సమీక్ష
- వనపర్తి సమస్యలు, అభివృద్ధి అంశాలు ప్రస్తావించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూలై 20 (ప్రజాజ్యోతి): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని వనపర్తి జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, తాగునీటి సరఫరా, వ్యవసాయ పరిస్థితులు, వర్షాకాల ముందస్తు చర్యలు, ఆరోగ్య సేవలు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, రహదారుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై




శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఎల్‌నినో కమిటీ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, అనిరుద్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరితతో పాటు ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుంది

నాగర్ కర్నూల్ : 20 జులై (ప్రజా జ్యోతి) కరాటేలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన విద్యార్థులను నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్ సోమవారం జిల్లా కార్యాలయంలో అభినందించారు.హైదరాబాద్‌లో నిర్వహించిన కరాటే ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 1,212 మంది క్రీడాకారులు పాల్గొని ఈ అరుదైన గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పారు. ఈ ప్రదర్శనలో నాగర్ కర్నూల్ జిల్లా లింగాల ప్రాంతానికి చెందిన ముఖేష్ టీమ్ విద్యార్థులు భాగస్వాములై ప్రతిభ చాటడం గర్వకారణమని కొనియాడారు.ఈ సందర్భంగ ఎస్పీ మాట్లాడుతూ ఆత్మరక్షణతో పాటు శారీరక,మానసిక దార్ఢ్యానికి కరాటే చాలా ఉపయోగపడుతుందని విద్యార్థులు దలతో పాటు చదువులోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లాకు,కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిన్నిస్ రికార్డ్ సాధించిన విద్యార్థులు,మాస్టర్ ముఖేష్,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## ఇసుక మాఫియా గుండాగిరిపై భగ్గుమన్న జర్నలిస్టులు

-జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాల్సిందే!

-అఖిలపక్షం అండతో మిన్నంటిన నిరసన

కృష్ణా జులై 20 (ప్రజా జ్యోతి) కలంపై కక్షగట్టి.. వార్త రాసినందుకు గుండాలతో దాడి చేయిస్తారా? అంటూ ఇసుక మాఫియా దౌర్జన్యాలపై జర్నలిస్టు లోకం, అఖిలపక్ష నేతలు నిప్పులు చెరిగారు. విధి నిర్వహణలో ఉన్న నమస్తే తెలంగాణ రిపోర్టర్ రాము, కెమెరామెన్ తాహెర్‌లపై దారుణంగా భౌతిక దాడులకు పాల్పడిన నిందితులపై హత్యాయత్నం సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం టైరోడ్ జంక్షన్ వద్ద చేపట్టిన ధర్నా ఉద్రిక్తంగా, విజయవంతంగా ముగిసింది.



కర్ణాటక రౌడీల పెత్తనమేంటి? మాజీ ఎమ్మెల్యే చిట్టెం తీవ్ర ఆగ్రహం. ధర్నాలో ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు తెలిపిన మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఇసుక మాఫియా దౌర్జన్యాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కర్ణాటక నుంచి రౌడీలను, గుండాలను తెప్పించి స్థానిక జర్నలిస్టులపై దాడులు చేయిస్తారా? తెలంగాణ నేలపై కర్ణాటక రౌడీల పెత్తనాన్ని సహించేది లేదు. జర్నలిస్టుల జోలికి వస్తే ఖబర్దార్! శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైంది.

చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు ఆనంద్ మాట్లాడుతూ.. సమాజానికి అద్దం పట్టే జర్నలిస్టులకు రక్షణ లేకపోవడం విచారకరమని, నిందితులను తక్షణమే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రంగంలోకి దిగిన సీఐ.. హామీతో సద్దుమనిగిన ఉద్రిక్తత దాడి చేసిన వారిపై 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసేవరకు ధర్నా వేదికను వీడేది లేదని జర్నలిస్టులు, అఖిలపక్ష నేతలు భీష్మించుకూర్చోవడంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న సీఐ రామ్ లాల్ ధర్నా స్థలానికి చేరుకుని నాయకులతో చర్చలు జరిపారు. బాధ్యులపై 307 సెక్షన్ కింద కఠిన కేసు నమోదు చేస్తామని సీఐ స్పష్టమైన హామీ ఇవ్వడంతో జర్నలిస్టులు నిరసనను విరమించారు. ప్రజాస్వామ్య రక్షణలో జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు ముక్తకంఠంతో చాటి చెప్పారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు శివశంకర్, నవీన్ కుమార్, నారాయణ, సిపిఎం నేతలు పుంజనూరు ఆంజనేయులు, భరత్ కుమార్, బీఆర్ఎస్ నేతలు నరసింహులు గౌడ్, మాజీ సర్పంచ్ శివప్ప, శివరాజ్ పాటిల్, బిజెపి నేతలు అమర్ దీక్షిత్, మండల అధ్యక్షుడు నల్లే నరసప్ప, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

## పోలీసు కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి) విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది సంక్షేమానికి తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS తెలిపారు. నారాయణపేట జిల్లా డీఏఆర్‌కు చెందిన దివంగత ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కె. బాల నర్సింహులు (ARHC-347) సతీమణి శ్రీమతి కె. భారతమ్మకు గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) చెక్కును ఎస్పీ తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్నారని, అలాంటి పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమాన్ని ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత బాధ్యతగా భావిస్తోందన్నారు. సేవలో ఉన్నప్పుడు లేదా అనుకోని పరిస్థితుల్లో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అందించే



సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యాలు, ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరణించిన పోలీసు కుటుంబాలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పోలీసు శాఖ అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని, అవసరమైన సంక్షేమ ప్రయోజనాలను త్వరితగతిన అందించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివంగత ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ కె. బాల నర్సింహులు గారి సేవలను ఎస్పీ స్మరించుకుని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం శ్రీమతి కె. భారతమ్మ చెక్కును స్వీకరించి, ప్రభుత్వం మరియు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో RI విజయ్ భాస్కర్, DPO సూపర్డెంట్ శ్యాంసుందర్ రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లావుడియా రామ చంద్రు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూలై 20 రాజా జ్యోతి :** బాధిత కుటుంబలకు అండగ ఎల్లప్పుడు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఉంటుందని చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం 'జయరాం తండా (కే)' గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లావుద్యా రాంచంద్రు ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి చిత్రపటానికి నివాళ్ళు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిఫౌండేషన్ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి మరియు లావుద్యా రాందాన్, లావుద్యా సువాలి ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' తరపున ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్ స్థానిక సర్పంచ్ లావుడ్యా శిల్ప నరేష్, సర్పంచ్ ఇస్లావత్ సంతోష్, మండల పార్టీ నాయకులు లావుడ్యా వాసు, యాకు, లకపతి, రణ్య, చందు లక్ష్మన్, ఐత జంపి, సురేందర్, వాగ్యలి పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మేక మృతి.. రైతుకు రూ.12 వేల నష్టం



**పర్వతగిరి, జులై 20 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం పెద్ద తండాలో సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ మేక మృతి చెందింది. తండాకు చెందిన రైతు లూనవత్ రవి తన మేకను పొలంలో మేపుతుండగా, పొలం సమీపంలో ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్న ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలను మేక తాకడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనలో రైతుకు సుమారు రూ.12 వేల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు సమాచారం. ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగల కారణంగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న మండల విద్యుత్ శాఖ ఏడీఈ తిరుపతి ఘటన స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధిత రైతుకు తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన



**పర్వతగిరి, జులై 20 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలోని నారాయణపురం, రోళ్ళకల్ గ్రామాల్లో ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాధార వ్యవసాయ ప్రాంతాల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా తక్కువ నీటి అవసరమున్న జొన్న, సజ్జలు, రాగులు, పెసర, మినుములు, కందులు, నువ్వులు, వేరుశెనగ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. అలాగే భారత వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు అనుసరించాలని, తక్కువ కాలంలో దిగుబడినిచ్చే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని, నేలలో తేమను సంరక్షించే పద్ధతులను పాటించాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి. హరీష్, గ్రామ సర్పంచ్ జంప నాయక్, ఉప సర్పంచ్ ఉమా స్కైలాబ్, రైతులు సాయిలు, రాములు, అమీద్ పాషా, మహిళా రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు అధిక లాభాలు

– సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్




**వర్ధన్నపేట జూలై 20,ప్రజా జ్యోతి :** వాతావరణ మార్పులు, ఎల్ నీనో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ సూచించారు.

వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామంలో సోమవారం ఎల్ నీనో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో రైతులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో నీటి కొరత కారణంగా వరి సాగు కష్టతరంగా మారిందన్నారు. అలాంటి పరిస్థితుల్లో జొన్నలు, సజ్జలు, రాగులు, పెసర్లు, కందులు వంటి చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగు రైతులకు అధిక లాభాలను అందిస్తుందని తెలిపారు. తక్కువ నీటితో సాగయ్యే ఈ పంటలు ఖర్చును తగ్గించడమే కాకుండా మంచి ఆదాయాన్ని కూడా అందిస్తాయని పేర్కొన్నారు. రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ హుస్సేన్, వ్యవసాయ శాఖ ఏఈఓ శిరీష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**వర్ధన్నపేట, జూలై 20, ప్రజా జ్యోతి :** మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. వర్ధన్నపేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినపల్లి భాస్కర్ ఇటీవల హత్యకు గురై మృతి చెందగా, సోమవారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హత్యకు దారితీసిన కారణాలను పూర్తిస్థాయిలో విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసు అధికారులతో మాట్లాడతామని చెప్పారు. దోషులకు చట్టప్రకారం శిక్ష పడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, సీనియర్ నాయకులు మన్నే బాబూరావు, బిర్రు మహేందర్, విజయ్, దామెర ప్రశాంత్, యాదగిరి, వర్ధన్నపేట కౌన్సిలర్లు, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక విలేకరి సురేష్ తండ్రి రాములు దశదిన కర్మ కార్యక్రమం



పాల్గొన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీపీ జి నుగు అనిమిరెడ్డి

**రాయపర్తి జూలై 20 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ గిరిక సురేష్ తండ్రి గిరిక రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, సోమవారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట యాకయ్య, కార్డురి విజేందర్ రెడ్డి, గుమ్మడిరాజ్ శ్రీనివాస్, కత్తి సోమన్న, చెన్నబోయిన యాకయ్య, ముద్రబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విప్రచిత్తా-మహావజ్రేశ్వరి స్వరూపాల్లో అమ్మవారి ఆరాధన



- శాకంభరీ నవరాత్రుల్లో ఆరో రోజు విశేష పూజలు
- భక్తులు సాంప్రదాయ దుస్తులతోనే దర్శనానికి రావాలని ఈవో విజ్ఞప్తి

**వరంగల్ సిటీ, జూలై 20(ప్రజాజ్యోతి) :** వరంగల్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు సోమవారం ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికాలు పూర్తిచేసిన అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తులకు ఇచ్ఛాశక్తి స్వరూపమైన "విప్రచిత్తా నిత్యా", జ్ఞానశక్తి స్వరూపమైన "మహావజ్రేశ్వరి" రూపాల్లో ప్రత్యేక అలంకరణ చేసి వేదోక్తంగా పూజారాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తూ, మానవ జన్మ పరోపకారానికి ఉపయోగపడాలంటే జ్ఞానం, ఐశ్వర్యం, అధికారం లేదా వృత్తి నైపుణ్యం వంటి గుణాలలో కనీసం ఒకటి సాధన ద్వారా సంపాదించుకోవాలని తెలిపారు. అలసత్వం, బద్ధకం వంటి అసురీ శక్తులను జయించి నిరంతర సాధనతో ముందుకు సాగేందుకు జగన్మాత అనుగ్రహం అవసరమని పేర్కొన్నారు. విప్రచిత్తా దేవి బ్రాహ్మణులలో వేదతత్వ జ్ఞానాన్ని పెంపొందించి వేదవిహిత కర్మలు, యాగాలు నిర్వహించేలా ప్రేరేపిస్తుందని, మహావజ్రేశ్వరి దేవి సాధకుని సంకల్పాన్ని వజ్రంలా దృఢపరచి ఆధ్యాత్మిక ఉన్నతికి దారి చూపుతుందని వివరించారు. జగన్మాత ఆరాధన ద్వారా వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు లోకకళ్యాణం కూడా సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి రామాల సునీత మాట్లాడుతూ, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా సాంప్రదాయ దుస్తుల్లోనే రావాలని కోరారు. అలాగే దేవాలయం మరియు ఆలయ ప్రాంగణంలో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలు, రీల్స్ చిత్రీకరణ పూర్తిగా నిషేధించబడిందని, ఈ నిబంధనలను భక్తులు గౌరవించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణిలో 192 వినతులు

త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం





**వరంగల్ కలెక్టరేట్ జులై 20 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో ప్రజల నుంచి 192 దరఖాస్తులు స్వీక రించారు. రెవెన్యూ 51, హౌసింగ్ 65, మున్సిపాలిటీ 6, డీఆర్డీఓ 18, ఇతర శాఖలకు 52 దరఖాస్తులు అందాయి. వచ్చిన ప్రతి వినతిని సంబంధిత శాఖ లు వెంటనే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్వో విజయ లక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌లో వచ్చిన వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ లెనిన్ వత్సల్ టొప్పో, ఐఏఎస్



**ఏటూరునాగారం, జూలై 20 ప్రజా జ్యోతి :** గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని వేగంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత శాఖల అధికారులను ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ లెనిన్ వత్సల్ టొప్పో, ఐఏఎస్ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజనులు తమ సమస్యలను నేరుగా ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు వివరించి మొత్తం 19 దరఖాస్తులు సమర్పించారు. వీటిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, కారుణ్య నియామకాలు, ఉద్యోగ అవకాశాలు, బెస్ట్ అవైలబుల్ స్కీం సీట్లు, అంగన్‌వాడీ బిల్డింగ్ బిల్లుల చెల్లింపు, ఆర్‌టీఐ సమాచారం, బోర్లు మంజూరు, క్వార్టర్స్ కేటాయింపు, గ్రామాలకు వ్యవసాయ భూముల దారి ఏర్పాటు, డీఎస్సీ--2008 రికార్డుల అందజేత తదితర అంశాలకు సంబంధించిన వినతులు ఉన్నాయి. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు పంపించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా గిరిజన దర్బార్ ద్వారా నేరుగా వినతులు స్వీకరించి పరిష్కరించేందుకు ఐటీడీఏ కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇన్‌చార్జి ఏపీఓ(జి) జి. ప్రతాప్, డిప్యూటీ డైరెక్టర్ డి. జనార్ధన్, హెచ్‌డీ ఈఈ (టిడబ్ల్యూ) కే. సిరేష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో కే. క్రాంతికుమార్, జీసీసీ డీఎం శ్రీమతి కే. వాణి, పేసా కో-ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, జియాలజిస్ట్ ఏ. కిషోర్, ఆర్ఐటీఐ ప్రిన్సిపాల్ ఎస్. జగన్ మోహన్ రెడ్డి, టీఎస్ఆర్‌టీసీ మేనేజర్ ఎల్. శంకర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెస్ క్రీడతో మేధోసంపత్తి పెంపు

చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవి పటేల్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 20 :** అంతర్జాతీయ చెస్ డే సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లాలో చెస్ ప్రాముఖ్యతను గూర్చి ఘనంగా వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మరియు గౌరవాధ్యక్షులు పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ, చెస్ క్రీడ మానసిక వికాసానికి, ఏకాగ్రత, మేధోసంపత్తి పెంపొందించుకోవడానికి, నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడానికి, స్నేహభావం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఎంతోదోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత చెస్ క్రీడను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే అసోసియేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ, అతిత్వరలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ స్థాయిలో మెగా ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా క్రీడాకారులు పాల్గొనేలా ఈ టోర్నమెంట్‌ను నిర్వహించి, చెస్ క్రీడాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు అసిఫ్, రాం నారాయణ, సుమన్, దేవేందర్, శ్రీరాములు, కిరణ్, సంతోష్, శంకరయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

– మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయుల సమగ్ర శిక్షణ కార్యక్రమం – ఏం ఈ వో శ్రీనివాసు





**రాయపర్తి జులై 20 ప్రజాజ్యోతి :** ఉపాధ్యాయులు సామర్థ్యాలను పెంపొందించుకొని ఉత్తమ శిక్షకులుగా ఉండాలని విద్యార్థులకు మంచి బోధన అందించాలని రాయపర్తి మండలం విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు అత్యంత విలువలతో కూడిన విద్యా బోధన అవసరమని దీనికోసం ప్రతి ఉపాధ్యాయుడు సామర్థ్యాలను పెంపొందించుకొని బోధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఈగ మల్లేశం



**వర్ధన్నపేట జూలై 20, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి తండ్రి కోమాండ్ల మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం సోమవారం వారి స్వగృహానికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోమాండ్ల ఎలేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మల్లారెడ్డి మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిలివేరు కుమార్, కోమాండ్ల వెంకట్ రెడ్డి, కరిమిళ్ల వెంకటేశ్వర్లు, కోమాండ్ల సాయి రెడ్డి, పెద్దూరి రాజకుమార్, కుడికందుల సంపత్, బక్కతట్ల రాజు, పూజారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలి

- హరే రామ హరే కృష్ణ అనే స్వచ్ఛంద సంస్థకు అల్పాహారం పథకం అప్పజెప్పనున్న ప్రభుత్వం
- అంటే కార్మికులను రోడ్డున పడేయడమే
- కోడిగుడ్లు గ్యాస్ నిత్యావసర సరుకులు పూర్తిగా ప్రభుత్వమే సరఫరా చేయాలి
- డిమాండ్ చేసిన ఏఐటియుసి యూనియన్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** కోడిగుడ్ల ధరలు మార్కెట్లో విపరీతంగా పెరిగిపోతున్న సందర్భంలో ప్రభుత్వం ఇస్తున్న రూ.6 రూపాయలు ఏమాత్రం సరిపోవ డంలేవని, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరాచేయాలనే లక్ష్యం తో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ములుగు జిల్లాకేంద్రంలో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ హాజరై మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో చేసిన అనేక పోరాటాలలో నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులందరూ మా పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొని అనేక హామీలు ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంలో జరిగిన ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే రూ.10 వేల రూపాయలు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి ఎజెండాలో పెట్టుకోవడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటుతున్న 10 వేల రూపాయల విషయంలో ఇప్పటివరకు ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని అన్నారు. రూ.10 వేలు ఎక్కడ అడుగుతారో అనుకొని,అల్పాహారం పేరుతో అక్షయ పాత్ర అనే స్వచ్ఛంద సంస్థకు కట్టపెట్టడానికి ప్రభుత్వం సిద్ధపడడం అంటే వంట కార్మికులను రోడ్డున పడేయడానికి సిద్ధం అయినట్లేనని అన్నారు. ఇప్పటికే అనేక పాఠశాలలో అక్షయ పాత్ర ద్వారా అందిస్తున్న అల్పాహారం ఏమాత్రం బాగుండడం లేదని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గగ్గోలు పెడుతున్న ముఖ్యమంత్రి గాని మంత్రులు గాని స్పందించకపోవడం చాలా అన్యాయమని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి, మంత్రులు ఒక ఆలోచన చేసి ఇది వ్యాపారం కాదు సేవాభావం,విద్యార్థులకు ఖర్చుపెడితే భారంగా భావించకుండా సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతో అక్షయ పాత్రకు ఇచ్చే విధానం విరమించుకొని అల్పాహారం కూడా వంట కార్మికులతోనే నిర్వహించాలని తద్వారా కార్మికులకు ఉపాధి, విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం దొరుకుతుందని అన్నార. అలాగే వంట కార్మికులను అకారణంగా రాజకీయ ఇతరత్రా కారణాలతో తొలగించ కుండా జీఓ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, ముత్యాల రాజు, ఇంజం కొంరయ్య,మాతంగి శ్యాంసుందర్,తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భారతి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, గున్నాల రాజ కుమారి, సామ సమ్మక్క,కుడుముల సమ్మక్క, అంకం పద్మ,జనగాం శోభ,అల్లి అమృత,భవాని, కమలక్క, శ్రీనివాస్, స్వరూప, భాగ్య,రమ, లక్ష్మి, మద్దిబోయిన భారతి, నాగమణి, సమ్మక్క, సుగుణ, సరోజన, మౌనిక తదితర కార్మికులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### గోవిందపురం ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను ఉపేందర్ .

హుజూర్ నగర్ జూలై 20 (ప్రజా జ్యోతి): భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ గోవిందపురం ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను ఉపేందర్ కోరారు.మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం గోవిందపురం




లోని ఎనిమిదో వార్డులో ఇంకుడు గుంతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షపు నీటిని ఒడిసిపడితేనే భూగర్భ జలాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో మేనేజర్ అశోక్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అత్తి రాజశేఖర్ గౌడ్, వార్డు ఇన్చార్జి అనంతు హర్షవర్ధన్, గొట్టేముక్కల రాములు, దాసరి పున్నయ్య, నాగులు మీరా , బాబు, ఏదునూరు సైదులు,ఆదెమ్మ,కామేశ్వరి భాగ్యలక్ష్మి , భార్గవి, చిలకపత్తిని శాంతమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 5000వేల రూపాయల ఆర్థిక సహాయం

రామన్నపేట, జులై 20 (ప్రజా జ్యోతి ) ఇటీవల అకాల మరణం చెందిన చిన్నలచ్చి సాయిలు కుటుంబాన్ని బీఆర్ఎస్



పార్టీ జిల్లా నాయకులు చిన్నపాక పద్మావతి శ్రీనివాసులు పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నలచ్చి సాయిలు కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన అన్ని రకాల సహాయాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గర్దాస్ విక్రమ్, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ మందడి విద్యాసాగర్ రెడ్డి, మంటిలింగస్వామి,గోళ్లపల్లి యాదయ్య,చిన్నపాక సురేష్, ఈర్లపల్లి రమేష్,ఈర్లపల్లి శేఖర్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకిలో బెల్ట్ షాపుల మూసివేతకు వినతిపత్రం

రామన్నపేట, జులై 20(ప్రజా జ్యోతి) రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో మద్యం అక్రమ విక్రయాలు బెల్ట్ షాపుల వల్ల యువత పాడవుతుందని కుటుంబాల్లో గొడవలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ వెల్లంకి బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు నకిరేకంటి మహేష్ ఆధ్వర్యంలోగ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు గ్రామ ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామ



సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ కు, ఉపసర్పంచ్ మిరియాల రాజ్ కుమార్ కు అందజేశారు.వెల్లంకి గ్రామ పరిధిలోని అన్ని బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని మద్యం నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో 9వ వార్డు మెంబర్ మొగిలి భాగ్యలక్ష్మి రమేష్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, డా. వి కృష్ణ,బాబురావు, భాస్కర్,ఉమాపతి, బాలరాజు, నారాయణ, శ్రీకాంత్,లింగస్వామి మరియు గ్రామ ప్రజలు, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శిగా నాగారం శంకర్



భువనగిరి,జులై 20(ప్రజాజ్యోతి): ఏఐసీసీ ఎస్సి డిపార్ట్మెంట్ జాతీయ,చైర్మన్ రాజేంద్ర గౌతమ్ పాల్ భువనగిరి పట్టణానికి చెందిన నాగారం శంకర్ ను,తెలంగాణ రాష్ట్ర ఎస్సి డిపార్ట్మెంట్ కార్యదర్శి గా నియమించారు.ఈ సందర్భంగా నాగారం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ,పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరొక్కసారి తెలంగాణ లో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా దళితులకు రాజ్యాంగ,బద్ధంగా రావలసిన హక్కుల కొరకు పోరాటం చేస్తానని అన్నారు.అలాగే తన నియామకానికి కృషి చేసిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీలో 379 మంది విద్యార్థినులకు యూనిఫాంల పంపిణీ

కొండమల్లేపల్లి, జులై 20,(ప్రజాజ్యోతి): విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా కొండమల్లేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో సోమవారం 379 మంది విద్యార్థినులకు





ఉచిత స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్లేపల్లి ఏపీఎం వి. యాదయ్య ప్రత్యేకంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థినుల సంక్షేమం, మహిళా సంఘాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలులో ఆయన చేస్తున్న సేవలను పలువురు అభినందించారు. కార్యక్రమ నిర్వహణలో సమన్వయం చేస్తూ ప్రతి విద్యార్థినికి యూనిఫాం అందేలా పర్యవేక్షించారు.పాఠశాల ప్రిన్సిపాల్ శారద మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాంలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు విద్యాభ్యాసంపై మరింత ఆసక్తిని పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు ప్రమీల, గ్రామ సంఘం అసిస్టెంట్ లింగమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

## జాతీయ ఆహార భద్రత చట్టానికి సవరణలు చేయాలనే ఆలోచన విరమించుకోవాలి

### 2016 ఆర్ పి డి చట్టం రాష్ట్ర వికలాంగుల సలహా మండలి ఏర్పాటు చేయాలి

### ఎన్ పి ఆర్ డి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

### ఏవో ఎన్ అంజి రెడ్డి కి నీతి పత్రం ఇవ్వడం జరిగింది

రామన్నపేట జూలై 20 ( ప్రజా జ్యోతి): వికలాంగుల హక్కుల జాతి వేదిక ఎన్ పి ఆర్ డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా అనంతరం ఏవో ఎన్ అంజి రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ధర్నాను ఉద్దేశించి ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సురూపంగా ప్రకాష్ వనం ఉపేందర్





మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టానికి సవరణలు చేయాలనే ఆలోచన విరమించుకువాలని, 2016 ఆర్ పి డి చట్టం సలహా మండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 2013 జాతీయ ఆహార భద్రత చట్టానికి సవరణలు చేయాలని చేసిన నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవలసిన అవసరం.గ్రామీణ ప్రాంతంలోని వికలాంగులతో పాటు పేదలకు ఆహార భద్రత చట్టం ఉపయోగపడుతుంది. ఆహార భద్రత చట్టం వలన నిరుపేదలకు అంత్యోదయ రేషన్ కార్డు వలన కుటుంబ సభ్యులతో సంబంధం లేకుండా 35 కిలోల బియ్యం అందుతున్నవి.దీని వలన వికలాంగులతో పాటు పేద ప్రజల కుటుంబాలు ఆహారం హక్కుగా ఉంది. కానీ ప్రతి మనిషికి 7 కేజీల బియ్యం మాత్రమే ఇవ్వాలని సవరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఈ నిర్ణయం వికలాంగుల కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. కుటుంబ సభ్యులతో సంబంధం లేకుండా వికలాంగులకు, పేదలకు అంత్యోదయ రేషన్ కార్డు ఇవ్వాలని కోరుతున్నాము. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంవికలాంగులకు సమానత్వం, గౌరవ ప్రధమైన జీవనం, వివక్షత లేకుండా చూడడం, విద్య, ఉపాది, ఆరోగ్యం, సామాజిక భద్రతతో పాటు అన్ని రంగాల్లో సమాన భాగస్వామ్యం కల్పించాలని పేర్కొన్నది. వీటిని పర్యవేక్షణ చేయడానికి 2016 ఆర్పిడి చట్టంలోని సెక్షన్ 66 ప్రకారం రాష్ట్ర వికలాంగుల సలహా మండలి ఏర్పాటు చేయాలి. 2019లో ఏర్పాటు అయినా సలహా మండలి కాలపరిమితి ముగిసి 4 ఏండ్లు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రాష్ట్ర వికలాంగుల సలహా మండలి ఏర్పాటు చేయడానికి ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన వికలాంగుల చట్టం అమలుపై పర్యవేక్షణ లోపిస్తుంది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సలహా మండలి ఏర్పాటు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా కోశాధికారి కొత్త లలిత, ఎన్ పి ఆర్ డి జిల్లా కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు కొలిలిపాక నాగయ్య,వస్తుప్పల మంజుల, ఏశాల గోపి, వల్లాల రాధాకృష్ణ, నూకల వెంకటేష్ , స్వామి ,వద్దే సుజాత, తదితరు పాల్గొన్నారు.

## కేజీబీవీ, యు ఆర్ ఎస్, ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టి ఎస్ యు టి ఎఫ్ పోస్ట్కార్డు ఉద్యమం

తుంగతుర్తి, జులై 20,(ప్రజా జ్యోతి): కేజీబీవీ, యు ఆర్ ఎస్, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేసి, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తుంగతుర్తి మండలంలో పోస్ట్కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి, తుంగతుర్తి మండల అధ్యక్షుడు మల్లెపాక రవీందర్ మాట్లాడుతూ.... కేజీబీవీ యుఆర్ఎస్, సర్వ శిక్షణ అభయాన్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాన్–టీచింగ్ సిబ్బందికి మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయడం, సర్వీసులను రెగ్యులరైజ్ చేయడం, వార్షిక ఇంక్రిమెంట్లు, హెల్త్ కార్డులు, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవు సౌకర్యాలు కల్పించడం, కేర్టేకర్ల నియామకం, సమ్మె కాలపు వేతనాల చెల్లింపు వంటి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి దృష్టికి పోస్ట్కార్డుల ద్వారా తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి ఆర్ పి లు, ఐ ఈ ఆర్ పి లు, పి టి ఐ, మెసెంజర్లు, కేజీబీవీ సిబ్బంది, పార్ట్టైమ్ ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ మైసమ్మ బోనాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

### ఆగస్టు 1 నుంచి 3 వరకు ఉత్సవాలు.. ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

చౌటుప్పల్, జూలై 20 ( ప్రజా జ్యోతి ): ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని దండు మల్కాపూరం లోని శ్రీ అందోల్ మైసమ్మ దేవస్థానంలో ఆగస్టు 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో



బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికలు, గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. దేవస్థాన చైర్మన్ కంచర్ల అశ్విన్రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు పబ్బు రాజ్గౌడ్, దండుమల్కాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుక్క రవీందర్, ఉపసర్పంచ్ మీసాల నర్సింహ, దేవస్థాన ఈవో సల్వాది మోహన్బాబు, ప్రధాన అర్చకులు వల్లూరి శివప్రసాద్, ధర్మకర్తలు, మాజీ ధర్మకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో కస్తూరిబాగాంధీ పాఠశాల భవనం

### 350మంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నర్థకమేనా?

### 3.50 కోట్ల తో నిర్మించిన ప్రభుత్వ భవనం మూడు నాళ్ల ముచ్చటే నా?

### ఊడి పడుతున్న పై గోడలు, బీటలు వారిన సజ్జాలు, ఊడి పోతున్న గోడ పెచ్చులు

పాలకవీడు, జులై 20(ప్రజా జ్యోతి ): ప్రభుత్వం విద్యార్థుల కోసం సొంత పాఠశాల భవనం నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పించాలని ఉచితంగా ఉన్నత విద్య కోసం



రూ.కోట్లు ఖర్చు చేస్తుంది. ప్రభుత్వ భవనం పది కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన నిర్మాణాలు మూణ్ణాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, గుత్తేదారుల ఇష్టారాజ్యం వెరసి నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం వలన మూణ్ణాళ్ల లోనే భవనాలు పగుళ్ళు ఏర్పడుతున్నాయి.విద్య తోనే కుటుంబం, గ్రామం, పట్టణం, రాష్ట్రం, దేశం అధివృద్ధి చెందుతుందని భావించిన గత ప్రభుత్వం



ప్రతి మండలానికి ప్రభుత్వ బాలికల రెసిడెన్సిల్ పాఠశాలలను నిర్మించాలని సదుద్దేశంతో మండలానికి ఒక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల నిర్మాణాలకు ఆదేశించింది విదితమే. మే 20, 2021 వ సంవత్సరంలో పాలక వీడు మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు అప్పటి హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి , జిల్లా,మండల ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. 3.50 కోట్ల రూపాయలు వెచ్చించి, దాదాపుగా రెండున్నర సంవత్సరాలు కట్టుబడి చేసి అక్టోబర్ 5,2023 న ప్రారంభోత్సవం చేశారు.

#### నాన్యతకు తిలోదకాలు లబ్జార్జనకు మార్గాలు

నాన్యత కు తిలోధకాలు లాభార్జనకు మార్గాలు అన్న చందంగా నిర్మాణం జరిగి మూడేళ్లు కూడా కాలేదు బిల్డింగ్ ఎక్కడ చూసినా పగుళ్ళు, ఊడి పోయిన గోడ పెచ్చులు, కూలిపోతున్న గోడలు, రెండు అంతస్తుల పైన ఉన్న పిట్ట గోడ కూలి క్రింద పడింది.నాసిరకం మెటీరియల్ తో తక్కువ సిమెంట్, ఎక్కువ ఇసుకతో నిర్మాణం చేసిన విధానం కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది. గోడ పెచ్చులు ఊడిన దగ్గర వేళుతో రుద్దితే ఇసుక రాలు తున్నది అంటే ఎంత మేర నాసిరకం మెటీరియల్ వాడారో అర్థం అవుతోంది.

నిర్మాణానికి వాడాల్సిన నాణ్యత ప్రమాణాలు ఇసుక,సిమెంటు,ఇటుక పాటించకపోవడం, ఒకెత్తేతే పనులను ఎంతో మన్నికతో చేయించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారులు ఇచ్చే పర్సంటేజీలకు కక్కుర్తి పడుతూ నాణ్యతను గాలికొదిలేస్తున్నారు, దీంతో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు నాసిరకంగా సాగుతున్నాయి.

#### అధికారుల పర్యవేక్షణ లోపం..

అభివృద్ధి పనులను దగ్గరుండి ఎంతో మన్నికతో చేయాల్సిన సంబంధించిన అధికారులు పాఠశాల భవనం చేపట్టిన పనుల వద్దకు చుట్టం చూపుగా వచ్చి పోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షలాది రూపాయల తో చేపట్టిన పనులకు గుత్తేదారులు ఇచ్చే పర్సంటేజీలకు కక్కుర్తి పడుతూ పనులను పర్యవేక్షించాల్సింది పోయి ఇటువైపు కన్నెత్తి చూడ లేదన్న విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.నిబంధనలు తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా ఆ పనులకు నాణ్యత లేకుండా కట్టిన కాంట్రాక్టర్ సహకరించిన అధికారులపై కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

#### కలెక్టర్ గారు ఒకసారి సందర్శించండి

నిర్లక్ష్య దోరణిలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అంచనా వేసి తగు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులు, స్టాఫ్ అంతా కలిపి దాదాపుగా 350మంది ఉంటున్న ఈ రెండు అంతస్తుల బిల్డింగ్ ను, కాంట్రాక్టర్ ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు నీళ్లు ఒదిలిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.

నాసిరకం మెటీరియల్ తో నిర్మించిన ఈ నిర్మాణానికి సహకరించిన అధికారులు, ఇంజనీర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్ లో మరెప్పుడు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుకొంటున్నారు.



### కాంట్రాక్టర్ ఇంజనీర్ పై చర్యలు తీసుకోవాలి

**రమావత్ నరి నాయక్ పాలకవీడు బిజెపి మండల అధ్యక్షులు**

పాఠశాల భవనం నిర్మించి మూడు సంవత్సరాలు కాలేదు అప్పుడే పెచ్చులు ఉడి పడుతున్నాయి నాసిరకం సిమెంట్ ఇసుక వాడటం వాళ్లే పెచ్చులు ఉడి పడుతున్నాయి సంబందించిన ఇంజనీర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి కాంట్రాక్టర్ నుండి బిల్లులు రికవరీ చేయాలి.

# ఉపాధ్యాయుల సామర్థ్యాల పెంపే లక్ష్యం

● చౌటకూర్‌లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రారంభం

**అందోల్, జూలై 20, (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ముందుగా ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందనే లక్ష్యంతో తెలంగాణ సమగ్ర శిక్ష చౌటకూర్ మండలంలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్‌ను ప్రారంభించింది. ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలు, సబ్జెక్టుపై అవగాహన, సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని పెంపొందించడంపై ఈ శిక్షణ దృష్టి సారిస్తోంది. మొదటి విడత జూలై 20 నుంచి 22 వరకు, రెండో విడత జూలై 23 నుంచి 25 వరకు నిర్వహించనున్నారు. ప్రతి పాఠశాల నుంచి 50 శాతం మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఒక్కో విడతలో పాల్గొంటున్నారు. దీంతో అన్ని ఉపాధ్యాయులు దశలవారీగా శిక్షణ పొందే అవకాశం కల్పించారు.

**డిజిటల్ బోధనకు ప్రాధాన్యం**

తరగతి గదిలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పీలు), డిజిటల్ కంటెంట్ వినియోగం, కార్యాచరణ ఆధారిత బోధన, విద్యార్థుల అభ్యాస మూల్యాంకనం వంటి అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నారు.



**మండల స్థాయిలో నిపుణుల సేవలు**

జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన నలుగురు మండల రిసోర్స్ పర్సన్లు తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాల్లో శిక్షణ అందిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కొనసాగుతోంది. మండల వనరుల కేంద్రం అధికారి అనురాధ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనురాధ, సీఆర్‌పీలు ఆంజనేయులు, వినయ్ కుమార్, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శిక్షణ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యత మరింత మెరుగుపడుతుందని విద్యాశాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### సదాశివపేటలో జగన్నాథ రథ యాత్రను
# ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

● సదాశివపేట పట్టణంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో వైభవంగా జగన్నాథ రథయాత్ర

**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ రథయాత్ర సదాశివపేట దుర్గమ్మ గుడి నుండి ప్రారంభమై శాస్త్రి రోడ్, హైవే, సుభాష్ రోడ్, గాంధీ చౌక్ మీదుగా బసవ సదన్ వరకు సాగింది. రథం కదిలిన వెంబడి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జగన్నాథ్ కీ జై' అంటూ హరినామ స్మరణ చేశారు. యాత్ర పొడవునా భక్తులు చేసిన భజనలు, ఆధ్యాత్మిక నాట్యాలు, సంకీర్తనలతో పట్టణ వీధులన్నీ భక్తిపారవశ్యంతో మారుమోగాయి. ముఖ్యంగా మహిళా భక్తులు సాంప్రదాయ దుస్తులలో ప్రదర్శించిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వీక్షకులను అలరించాయి. భక్తులకు ఎక్కడికక్కడ ఇస్కాన్ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. సదాశివపేట పట్టణంలో జగన్నాథ రథయాత్రను నిర్వహిస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న ఇస్కాన్ స్థానిక శాఖ ప్రతినిధులను నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, నాయకులు సత్యనారయణ, పృథ్వీ రాజ్, ఇస్కాన్ ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







### మార్షల్ ఆర్ట్స్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన
# చిన్నారికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభినందనలు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** మార్షల్ ఆర్ట్స్‌లో విశేష ప్రతిభ కనబర్చి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన చిన్నారి మాల్వే విహాన్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విహాన్ తన తల్లిదండ్రులు రామేశ్వర్, అశ్విన్‌తో కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్న వయస్సులోనే ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించి సంగారెడ్డి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణమని ఎమ్మెల్యే కొనియాడారు. భవిష్యత్తులోనూ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయాలు సాధించి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, వసంత్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారిని అభినందించారు.





# నేడే రేణుక ఎల్లమ్మ ఆలయంలో బోనాల సంబరాలు

**జహీరాబాద్, జూలై 20 (ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ పట్టణంలో ఆషాడ మాస సందర్భంగా మంగళవారం 8వ వార్డు రాంనగర్ లో ఘనంగా నిర్వహించనున్న కాలనీ వాసులు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల ప్రత్యేకగా నిలిచిన అమ్మ వారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం జరుగు తుంది. ఆషాడ మాస అత్యంత పవిత్రమైన మాసం. ఆషాడ మాస సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పిం చడం తరతరాలుగా వస్తున్న ఆచారం. ఈ ఆషాడంలో మహిళలు కొత్త వస్త్రాలు ధరించి అమ్మవారి భవనం తలపై ఎత్తుకొని అంగరంగ వైభవంగా పోతురాజుల వేషాలతో ఆటపాటలతో నృత్యాలు చేస్తూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకుంటారు. ఇంటింటి నుండి బోనాలు ఊరేగింపు నిర్వహిస్తూ రేణుక ఎల్లమ్మ ఆలయానికి వచ్చి పూజ నిర్వహించడం జరుగు తుంది. అనంతరం వచ్చిన భక్తులు కాలనీవాసులు అమ్మవారి దగ్గర నిర్వహించే ప్రసాద విందు భోజనంలో పాల్గొంటారు. అనంతరం పోతరాజులతో భాజా భజంత్రీ లతో కాలనీలో వీధి వీధికి ఆటపాటలతో ఊరేగింపులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొంటారు.





# మండలస్థాయి వృత్త్యంతర ఉపాధ్యాయ శిక్షణ ప్రారంభం

**రాయికోడ్ జూలై 20 (ప్రజా జ్యోతి):** మండలంలో మూడు రోజుల మండలస్థాయి వృత్త్యంతర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) శ్రీ జి. నర్సిములు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. నగేష్, పాంపాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సంగీత, రిసోర్స్ పర్సన్స్ (ఆర్‌పీలు) తులసి, మల్లేశం, సురేష్, శ్రీహరి, లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో జి. నర్సిములు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు శిక్షణలో పొందిన బోధనా పద్ధతులు, నూతన విద్యా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపర్చాలని సూచించారు. మారుతున్న విద్యా అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్స్ శిక్షణలో బోధనా వ్యూహాలు, అభ్యాస మూల్యాంకనం, విద్యార్థి కేంద్రిత బోధన, వినూత్న బోధనా పద్ధతులు తదితర అంశాలపై ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని సీఆర్‌పీలు రాజు, దత్తుతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని శిక్షణను విజయవంతం చేశారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరింత మెరుగుపడి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.




### ముందస్తు చర్యలతో
# ఎల్-నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొందాం

● ఎల్-నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
● రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ● మెదక్, సంగారెడ్డి జిల్లాల ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై మంత్రి సమీక్ష

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి జూలై 20:**--ఎల్-నినో ప్రభావం కారణంగా తలెత్తే ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలలో ఎల్-నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మెదక్, సంగారెడ్డి జిల్లాల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలు, ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు, జిల్లాల వారీ అమలు తీరుపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, నర్సాపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఎల్-నినో ప్రభావాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్-నినో ఒక సహజ ప్రకృతి విపత్తు అని, దీని ప్రభావాన్ని అర్థం చేసుకొని నష్టాన్ని వీలైనంత తగ్గించే దిశగా ముందస్తు ప్రణాళికతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. లోటు వర్షపాతం, నీటి కొరత, పంటలపై ప్రతికూల ప్రభావం వంటి పరిస్థితులను ముందుగానే అంచనా వేసి శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమైన నీటితో నాలుగు ఎకరాల ఆయిల్‌పామ్ లేదా ఎనిమిది ఎకరాల కంది పంట సాగు చేయవచ్చని పేర్కొన్నారు. రైతులు పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు, అంతర్ పంటల సాగుపై దృష్టి సారించేలా అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ౦తులకు అవగాహన కల్పించేందుకు వీడియో రీల్స్, నాటక ప్రదర్శనలు, కళాజాతాలు, అన్ని ప్రచార మాధ్యమాలను వినియోగించాలని సూచించారు. జిల్లాలలో పలుచోట్ల కోతుల బెడద ఉన్నందున దానిని నివారించే చర్యలు చేపడితే రైతులు పంటల మార్పిడి వైపు మరింతగా మొగ్గు చూపే అవకాశం ఉంటుందని అన్నారు. ఎల్-నినో ప్రభావం తీవ్రత పెరిగితే భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నందున నీటి వృథాను అరికట్టడంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. బోర్‌వెల్‌ల రీచార్జ్, వర్షపు నీటి సంరక్షణ, నీటి వినియోగంలో పొదుపు వంటి చర్యలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పశువులకు మేత కొరత ఏర్పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అలాగే ఆరోగ్య శాఖ సీజనల్ వ్యాధుల నివారణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి, ఎ. వాణి ప్రసాద్ మాట్లాడుతూ, ఎల్-నినోను ముందస్తుగా అంచనా వేసి ప్రభుత్వం ప్రతి శాఖను సమాయత్తం చేస్తోందన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడడమే ఈ ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం మంత్రి "జలసిరి" ప్రచార పోస్టర్లను, జిల్లా కంటింజెన్సీ ప్లాన్ ను ఆవిష్కరించారు.












అంతకుముందు వివిధ శాఖల అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వర్షపాత పరిస్థితులు, పంటల సాగు, భూగర్భ జలాల స్థితి, జలవనరులలో నీటి లభ్యత, విద్యుత్, తాగు నీటి సరఫరా, ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఎ. వాణి ప్రసాద్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సంజీవరెడ్డి, మాణిక్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వివిధ మున్సిపాలిటీల ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు, మెదక్, సంగారెడ్డి జిల్లాల వివిధ శాఖల ఉన్నతాధి కారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఆత్మ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

### మహీంద్రా కంపెనీ సహకారంతో బిలాల్ పూర్
# పాఠశాలకు సుందరికరణ పనులు ప్రారంభం

**జహీరాబాద్, జూలై 20 ( ప్రజా జ్యోతి న్యూస్ )** కోహీర్ మండల పరిధిలోని బిలాల్ పూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో మహీంద్రా కంపెనీ సౌజన్యంతో పాఠశాల వసతుల కల్పన, మర మ్మత్తులు, పెయింటింగ్ సుందరీకరణ పనులు ప్రారంభమయ్యాయి. సోమవారం మహీంద్రా కంపెనీ యాజమాన్య బృందం పాఠశాలను సందర్శించి, ప్రధానో పాధ్యాయురాలు సి. సుచరితతో మాట్లాడి, అవసరాలను తెలుసుకుని పూజా కార్యక్రమం తో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బిలాల్ పూర్ గ్రామ సర్పంచ్ స్వర్ణలత అశోక్ పాల్గొని 10వ తరగతి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా కంపెనీ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయురాలు సుచరిత, గ్రామ సర్పంచ్ స్వర్ణకళ అశోక్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






### తహశీల్దార్ చంద్రమోహన్ రెడ్డిని
# సన్మానించిన మీసేవ నిర్వాహకులు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 20:** నారాయణఖేడ్ తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చంద్రమోహన్ రెడ్డిని సోమవారం మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని మీసేవ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు పాండురంగారెడ్డి, కృష్ణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




# పనులు చేయకుండానే బిల్లుల చెల్లింపులు?

● కొండాపూర్ మండలంలో సర్పంచ్‌లు
● ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై ఆరోపణలు




**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి పథకాలు, పైప్‌లైన్ మరమ్మతులు, బోర్‌వెల్ మరమ్మతులు, మోటార్ మరమ్మతులు తదితర పనులు పూర్తి స్థాయిలో నిర్వహించకపోయినా బిల్లులు విడుదల చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో పనులు కనిపించకపోయినా రికార్డుల్లో మాత్రం పూర్తయినట్లు నమోదు చేసి ప్రజాధనం దుర్వినియోగం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామస్థుల కథనం ప్రకారం, కొన్ని చోట్ల నెలల తరబడి తాగునీటి సమస్యలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత పనులకు బిల్లులు మంజూరు అయినట్లు సమాచారం ఉందని చెబుతున్నారు. ఈ వ్యవహారంలో కొందరు సర్పంచ్‌లతో పాటు గ్రామీణ నీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్) శాఖ అధికారుల పర్యవేక్షణ కూడా ప్రశ్నార్థకంగా మారిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో జరిగిన పనుల నాణ్యత, వాస్తవ పరిస్థితులు పరిశీలించకుండా బిల్లులు ఆమోదిస్తున్నారనే ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ చేపట్టి, రికార్డులు--స్థల పరిశీలన ద్వారా వాస్తవాలను వెలికి తీయాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని నిపుణులు కూడా సూచిస్తున్నారు.

**స్థానికుల డిమాండ్:**

అనుమానాస్పద బిల్లులపై విజిలెన్స్ లేదా ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలి. జరిగిన పనులకు సంబంధించి కొలత పుస్తకాలు (ఎం.బి లు), బిల్లులు, ఫొటోలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి. అక్రమాలు రుజువైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ నిధులను రికవరీ చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## రాయితీపై కంది విత్తనాల పంపిణీ

● నంగునూరు వ్యవసాయ విస్తరణాధికారి సాయి వర్మ



నంగునూరు, జూలై 20 (ప్రజా జ్యోతి):- రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీ ధరపై కంది విత్తనాలు అందుబాటులోకి వచ్చినట్లు నంగునూరు వ్యవసాయ విస్తరణాధికారి సాయి వర్మ తెలిపారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునే అధిక దిగుబడినిచ్చే కంది విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా కంది విత్తనాల రకం పీఆర్జీ--176 అందుబాటులో ఉందని తెలిపారు. ఈ రకం పంట కాలం 130 రోజులు ఉ ఒటుందని చెప్పారు. తక్కువ వర్షపాతం ఉన్న పరిస్థితుల్లోనూ మెరుగైన దిగుబడిని అందించే లక్షణాలు ఈ రకానికి ఉన్నాయని పేర్కొన్నారు. ఒక ఎకరం సాగుకు 4 కిలోల విత్తనాలు సరిపోతాయని చెప్పారు. ఒక్క ప్యాకెట్‌లో 4 కిలోల విత్తనాలు ఉంటాయని వివరించారు. రైతులకు సబ్సిడీపై ఒక్క ప్యాకెట్ ధర రూ.400 లుగా నిర్ణయించినట్లు తెలిపారు. కంది సాగు చేయాలనుకునే రైతులు వెంటనే తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని (ఏఈఓ) సంప్రదించి విత్తనాలను పొందాలని కోరారు. సకాలంలో విత్తనాలు తీసుకుని వర్షాకాలంలో కంది సాగు చేపట్టి లాభదాయకమైన దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు.

## వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవాలి

● కుకునూరుపల్లి రైతు వేదికలో అవగాహన సమావేశం

కొండపాక జూలై 20( ప్రజాజ్యోతి):- కుకునూరుపల్లిమండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి. మహబూబ్ అలీ ఆధ్వర్యంలో కుకునూరుపల్లి రైతు వేదికలో మండల సర్పంచులు, గ్రామస్థాయి అధికారులతో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు--ఎల్‌నినో ప్రభావంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, సజ్జ, రాగులు, నువ్వులు, ఆముదం, అపరాలు వంటి పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలని సూచించారు. ఉద్యానవన శాఖ అధికారి కౌసల్య కూరగాయలు, ఆయిల్‌పామ్ తోటల విస్తరణపై అవగాహన కల్పించారు. మండల పంచాయతీ అధికారి నాగభూషణం గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, పారిశుద్ధ్యంపై వివరించగా, టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకం ద్వారా ఫార్మ్‌పాండ్లు, ఇంకుడు గుంతలు తవ్వించుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ఏఈ తిరుమల్ రెడ్డి తాగునీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. వైద్యాధికారి డా. అఖిల సీజనల్ వ్యాధుల నివారణ, దోమల నియంత్రణ చర్యలపై సూచనలు ఇవ్వగా, మండల విద్యాశాఖ అధికారి బి. సత్తయ్య బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహబూబ్ అలీ, ఏఈఈ పీఆర్ ఆదర్శ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆకుల భద్రప్ప, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.




భావితరాల భవిష్యత్తుకు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

● రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ నూతన అధ్యక్షుడు సాయి రెడ్డి

ములుగు, జూలై 20 (ప్రజా జ్యోతి) భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని రోటరీ క్లబ్ ఆఫ్ గజల్ అధ్యక్షుడు కొక్కొండ సాయి రెడ్డి పేర్కొన్నారు.రోటరీ 3150 గవర్నర్ పిలుపుమేరకు సోమవారం ములుగు మండలం వంటిమామిడి లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సాయి రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని పెంచితే గుచ్చాలుగా మారుతాయని ఆ వృక్షాలే భావితరాలకు మంచి వాతావరణాన్ని అందిస్తాయని,కాలుష్యాన్ని తగ్గించవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కరుణాకర్ రెడ్డి, క్లబ్ చైర్మన్ లు కర్ణాకర్ రెడ్డి, జగదీశ్వర్, సభ్యుడు నరసింహులు పాల్గొన్నారు.



# విమర్శిస్తే నాలుక కోస్తాం

● వ్యక్తిగత విమర్శలకు పోతే సహించేది లేదు

● రైతులను అవమానిస్తారా..?

● దమ్ము ధైర్యం ఉంటే రైతులకు నీళ్లివ్వాలి

● ముమ్మాటికి మేము హరీష్ రావు అనుచరులమే

● విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు



చిన్నకోడూరు, జులై20, (ప్రజాజ్యోతి):- వ్యక్తిగత విమర్శలు చేస్తూ అడ్డగోలుగా మాట్లాడితే చిన్నకోడూరు మండల కాంగ్రెస్ నాయకుల నాలుక కోస్తామని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలు హెచ్చరించారు. సోమవారం నాడు మండల కేంద్రంలో గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజుతో కలిసి మాట్లాడారు. వేలాది మంది రైతులు తమ గోసను తెలిపేందుకే మహా పాదయాత్రను నిర్వహించారని దానికి బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిందన్నారు. మహా పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతులకు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపుతు నీటి అవసరం తీర్చాలంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచాలని రైతులు పాదయాత్ర లో పాల్గొన్నారన్నారు. రైతుల పట్ల అడ్డగోలుగా మాట్లాడుతున్న కాంగ్రెస్,బీజేపీ పార్టీ నాయకులు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకటే జట్టు అని ఇక్కడి ప్రజలకు నిన్నటితో పూర్తిగా అర్థమైందన్నారు.దేవుళ్ళ మీద ఒట్టేసిన సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఎక్కడికి పోయాయంటూ ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముప్పై నెలలు దాటుతున్న రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన పాపాన పోలేదని పైగా రైతుల ఉసురు పోసుకుంటున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇచ్చి కాల్వల నిర్మాణానికి భూసేకరణ చేసి పంట పొలాలకు నీరు అందిస్తే నేడు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతూ ఆనందం పొందుతుందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్క కాల్వ నిర్మాణానికైనా భూ సేకరణ చేశారా అని అదేవిధంగా ఒక ఎకరాకైనా సాగునీరు అందించారా అంటూ ప్రశ్నించారు. భూసేకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని గత ప్రభుత్వం పై నెపంనెట్టడం మాత్రమే పనిగా పెట్టుకోవటం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. తొమ్మిది కోట్ల రూపాయలతో చంద్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ను మరుగున పెట్టిందని ఎమ్మెల్యే హరీష్ రావు మొట్టికాయలేస్తేనే మరల లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మొదలుపెట్టారన్నారు. సిద్దిపేట నుండి ఇల్లంతకుంట వరకు నాలుగు వరుసల రహదారి పనులను పెండింగ్లో పెట్టారని, చిన్నకోడూరు నుండి అల్లిపూర్ వరకు ఎనభై కోట్ల రూపాయల రోడ్డు విస్తరణ పనులను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత గ్రామాలకు సైతం రోడ్లను వేసుకోలేని కనీస అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. మండలానికి సంబంధించి చిన్న చిన్న పదవులను అడ్డం పెట్టుకొని నోరు జారొద్దని మరో మారు మాట జారితే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,రైతులు మిమ్మల్ని ఏం చేస్తారో చూడండి అంటూ హెచ్చరించారు. రైతులు స్వచ్ఛందంగా వచ్చి పాదయాత్రను విజయవంతం చేశారని కానీ కొందరు కాంగ్రెస్ నాయకులు రైతులను అవమాన పరుస్తున్నారు అన్నారు. రైతులను విమర్శిస్తే ఏ ఒక్క గ్రామంలో కూడా తిరిగే పరిస్థితి ఉండదన్నారు. ప్రజా నాయకుడు హరీష్ రావును విమర్శిస్తే గొప్పోళ్ళు అవుతారా అంటూ ప్రశ్నిస్తూ కాంగ్రెస్ అంటేనే దొంగ ప్రభుత్వం అని విమర్శించారు. ముమ్మాటికి మేము హరీష్ రావు అనుచరులమే అని ప్రజలకు సేవ చేసేందుకే తామున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని చేశామని,హరీష్ రావు పక్షాన ప్రజలకు ప్రతినిత్యం సేవలో ఉంటామన్నారు. పదవుల కోసం నోరు జారే తీరు తమదికాదని పదవులను కాపాడుకోవాలనే ఆరాటం తమకు లేదన్నారు. హరీష్ రావు గురించి ఒక్క మాట జారిన ముందు మేముంటామన్నారు. చిన్నకోడూరు మండలంలో రెండు ప్రాజెక్టులు ఉన్నాయని ముందు వాటిలో నీటిని నింపి రైతుల పంట పొలాలకు నీరు అందించండని సూచించారు. అధికారం ఉన్న పని చేస్తలేరని దమ్ము ధైర్యం ఉంటే కాలువలు తీసి రైతులకు నీరు అందించాలన్నారు. ప్రజల కోసం పాటుపడే హరీష్ రావును తిట్టడం కాదు ప్రజలకు పనిచేసే ప్రజల మెప్పు పొందండి అంటూ హితవు పలికారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా 99% పనులను పూర్తి చేశామని మేము చేయగా మిగిలిన ఒక్క శాతం పనిని మీరు పూర్తి చేయండి అంటూ సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట్లాడాలి తప్పితే అర్థరహిత మాటలు అవసరం లేదన్నారు. అసలు కాంగ్రెస్ అంటేనే కరువు అని కాంగ్రెస్ అధికారంలో వచ్చిన నాటి నుండి కరువు పట్టుకుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలను వేసింది, కమిటీ కార్యాలయాలను నిర్మించింది బిఆర్ఎస్ పార్టీ అని మర్చిపోవద్దన్నారు. డబ్బులకు అమ్ముడుపోయే వాళ్లం కాదని నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పనిచేసే తత్వం తమదన్నారు. అధికారంలో ఉన్న ప్రజలలో ఉనికి కోల్పోతున్నామని పై స్థాయి నాయకుల మెప్పు పొందడం కోసం ఇష్టానుసారంగా మాట్లాడొద్దన్నారు. తమ నాయకుడు హరీష్ రావు గురించి తక్షణమే మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరో మారు ఒక్క మాటా తప్పు దొర్లినా సహించేది లేదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, కాల్వ ఎల్లయ్య, జంగిటి శ్రీనివాస్, పోచయ్య, హరీష్, దేవయ్య, కనకయ్య తదితరులు ఉన్నారు.

## పైసలివ్వలేదని ఒట్టేస్తారా

ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



చిన్నకోడూరు, జులై 20,(ప్రజాజ్యోతి):- బిఆర్ఎస్ నిర్వహించిన రైతు మహా పాదయాత్ర కార్యక్రమానికి డబ్బులు ఇచ్చి జనాన్ని సమీకరించలేదని అంతగిరి పోచమ్మ సాక్షిగా ఒట్టేస్తార అని ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ భారాస పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. సోమవారం నాడు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాదయాత్ర పేరిట సిద్దిపేట నియోజకవర్గం నుండి మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు అనుచర వర్గం హాజరైంది తప్పితే రైతులు ఎవరూ లేరని ఆ పార్టీ నిర్వహించిన పాదయాత్ర అట్టర్ ప్లాప్ అయిందన్నారు. అది రైతు పాదయాత్ర కాదని ఉనికి కోసం పాటుపడే పాదయాత్ర అని ఎద్దేవా చేశారు. అల్లిపూర్ వద్ద ప్రారంభించిన పాదయాత్రకు హాజరైతే రైతులు అడ్డుకుంటారని భయంతో రంగనాయక సాగర్ వద్ద హరీష్ రావు హాజరయ్యారన్నారు. మండలంలో ఉన్న లీడర్ల తీరుపై గులాబీ పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. పాదయాత్రలో అన్ని తానై వ్యవహరించిన ఓనేత తన స్వగ్రామానికి రంగనాయక సాగర్ నుండి ఎందుకు నీరు ఇవ్వలేదంటు ప్రశ్నించారు. ముందైతే స్వగ్రామానికి నీరంధించి మిగతా గ్రామాల గురించి మాట్లాడాలన్నారు. పాదయాత్ర అంటే కాంగ్రెస్ ది అని రైతుల కోసం రైతు సమస్యల కోసం ఆలోచించే పార్టీ ఏదైనా ఉంటే అది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలలక్ష్మి, ఎస్సీ సెల్ కన్వీనర్ పొన్నాల రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతగిరి చంద్రశేఖర్, రాజు,చందు తదితరులున్నారు.

యంగ్ ఇండియా

## స్కూల్ ఏర్పాటుకు వినతి

చిన్నకోడూరు, జూలై 20 (ప్రజాజ్యోతి): మండల పరిధి చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అజ్జు యాదవ్ జిల్లా కలెక్టర్ హైమావతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అజ్జు మాట్లాడుతూ చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 216లో ప్రభుత్వ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కూల్‌ను ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్య అభ్యసించే అవకాశం కలుగుతుందన్నారు.

## రోడ్డు దుస్థితిపై స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులకు కృతజ్ఞతలు

● తొగుట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, జులై 20 (ప్రజాజ్యోతి): తొగుట నుండి సిద్దిపేటకు వెళ్ళే ప్రధాన రహదారిలో మెట్టు గ్రామ సమీపంలో రోడ్డు దెబ్బతిని పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వెంటనే స్పందించి సోమవారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన ఆర్అండ్‌బీ అధికారులకు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి వర్షాకాలంలో మెట్టు సమీపంలోని రహదారి దెబ్బతిని ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, గత రెండు మూడు రోజులుగా భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రోడ్డులో లారీ గుంతలో చిక్కుకుని దెబ్బతిన్న ఘటన కూడా చోటుచేసుకుందని తెలిపారు. అధివారం ఇదే మార్గంలో ప్రయాణిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ రోడ్డు పరిస్థితిని పరిశీలించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని, వెంటనే ఆర్అండ్‌బీ డీఈ వెంకటేష్‌కు ఫోన్ చేసి ఇరవై నాలుగు గంటల్లోగా రహదారిని బాగు చేయాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన ఆర్అండ్‌బీ డిఈ వెంకటేష్ సోమవారం జేసీబీ సహాయంతో కంకర, డస్ట్ వేసి రహదారిని తాత్కాలికంగా మరమ్మతు చేశారని తెలిపారు. రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించేందుకు స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఇది తాత్కాలిక పరిష్కారమేనని, ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించేలా మెట్టు రహదారిని పూర్తి స్థాయిలో బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.





## కామన్ డైట్ మెనూ తప్పనిసరి



సిద్ధిపేట రూరల్ ,జులై 20, (ప్రజాజ్యోతి): సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, కామన్ డైట్ మెనూ అమలు, పాఠశాల పారిశుద్ధ్యాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించడంతో పాటు, గ్రామంలో సర్ ప్రక్రియ పురోగతిపై ఆరా తీసి డిజిటైజేషన్‌ను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి

## దరఖాస్తులు పెండింగ్ వద్దు






సిద్ధిపేట, జులై 20, (ప్రజాజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిసి ప్రజల నుంచి మొత్తం 150 వినతులను స్వీకరించారు. అనంతరం ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రూపొందించిన తెలంగాణ జల సిరి గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఎస్డిసి సుదర్శన్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన

## హామీలు వెంటనే అమలు చేయాలి

సిద్ధిపేట రూరల్, జులై20,(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దివ్యాంగులు, వృద్ధులకు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న హామీలను అమలు చేయాలని కోరారు. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అన్ని రాజకీయ పార్టీలు తమ హక్కులపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సీఎం కార్యాలయం, సచివాలయం, గాంధీభవన్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## తొగుట మండలంలో ఐదు రోజులు గ్రామ సభలు

● తొగుట ఎంపిడిఓ పివి నరసింహారెడ్డి

● గ్రామ సభలలో సీజనల్ కండీషన్స్, ఎలినినో సంసిద్ధత పై అవగాహన

తొగుట, జులై 20 (ప్రజాజ్యోతి): సీజనల్ కండీషన్స్, ఎలినినో సంసిద్ధత పై తొగుట మండలంలోని గ్రామాలలో ఐదు రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని తొగుట ఎంపిడిఓ పి.వి నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బండారుపల్లి, పెద్దమాసాంపల్లి, ఎల్లారెడ్డి పేట, బుధవారం తుక్కాపూర్, కాన్గల్, లింగంపేట, గురువారం ఘనపురం, గుడికందుల, గోవర్ధనగిరి, వరదరాజు పల్లి, శుక్రవారం లింగాపూర్, బంజేరుపల్లి, వెంకట్రావుపేట, శనివారం చందాపూర్, జప్తులింగారెడ్డిపల్లి, రాంపూర్, తొగుట గ్రామాలలో ఉదయం తొమ్మిది గంటల ముప్పై నిమిషాల నుండి మొదలవుతాయని, గ్రామ సభలలో ప్రస్తుతం ఉన్న ఎల్నినో పరిస్థితి నేపద్యంలో వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులు, పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ, కంటిన్జెన్స్ ప్రణాళికల పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ సభలు నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో జరిగే ఈ సభలలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభలు ఏర్పాటు చేసి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివో లీడర్లు, రైతులు, నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, గ్రామ స్థాయి అధికారులందరికీ సమాచారం అందించి సభలకు హాజరయ్యేలా చూడాలన్నారు. గ్రామ సభలకు వచ్చే వారికీ తగిన విధంగా సౌకర్యాలు కల్పించాలని, గ్రామ సభలు ముగిసిన వెంటనే సభలో జరిగిన అంశాలను రోజు వారిగా నివేదిక ను మండల కార్యాలయానికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఉద్యానవన, నీటిపారుదల, గ్రామీణ ఉపాధి హామీ ఏపిఓ, టిఏ, ఐకేపీ ఏపిఎం, ఎంపీఓ, మండల స్థాయి అధికారులు గ్రామ సభలకు తప్పనిసరిగా హాజరై వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులు, పంటల మార్పిడి, బోరు రీఛార్జీ ఫిట్స్, ఇంకుడు గుంతలు, ఫారం పాండ్స్ వంటి సంరక్షణ చర్యలతో పాటు, పలు అంశాలపై రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ రైతులకు అవసరమైన శాస్త్రీయ సమాచారాన్ని అందించాలన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వేగం పెంచండి





**కలెక్టర్ దీపక్ తివారీ**

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 20(ప్రజా జ్యోతి) :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి 104 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న 150 ప్రజావాణి అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇ. వెంకటా చారి, డీఆర్ఓ స్వర్ణలత, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) పూజ, జడ్పీ సీఈఓ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజావాణిలో హౌసింగ్, పెన్షన్, విద్యుత్, గురుకుల ప్రవేశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# విద్యార్థులకు పెన్నులు పెన్సిల్ రబ్బర్ పంపిణీ చేసిన కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకట్



**బషీరాబాద్ జులై 20 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామం కెవిపిఎస్ బషీరాబాద్ మండల అధ్యక్షుడు కే వెంకటేష్ తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ప్రథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్, రబ్బర్ ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్య అనేది ప్రతి విద్యార్థికి భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ విద్యార్థులకు అవసరమైన విద్య సామాగ్రిని అందించడం ఆనందంగా ఉందని అన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని స్వాధినియోగం చేసుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు వెంకటేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# దీప్తిశ్రీనగర్ రేకులకుంటలో జరుగుతున్న నిర్మాణాలను వెంటనే ఆపాలి

**జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి) :** హఫీజ్ పేట్, దీప్తిశ్రీనగర్ లో ఉన్న రేగుల కుంట కబ్జా కు సహకరించే విధంగా ఏడి రిపోర్టు ఇవ్వడంపై జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి కలెక్టర్ కార్యాలయం, ఏడి రాంరెడ్డిని స్వయంగా కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఒకవైపు చెరువులను కాపాడుతూ హైడ్రా పేరుతో వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న లక్ష్యాన్ని అవినీతి అధికారులు దెబ్బ కొడుతున్నారని కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆరోపించారు. 2020 లో అప్పటి రాజేంద్ర నగర్ ఆర్డీవో చంద్రకళ కు ఫిర్యాదు చేయగా చేసిన సర్వే 151 స.నెంబర్ గా ప్రభుత్వ సర్కారీ చెరువుగా రిపోర్టు ఇచ్చారని, 2026 లో ఇప్పుడున్న శేరిలింగంపల్లి తహసీల్దార్ మహిపాల్ రెడ్డి సర్వే చేయడానికి ఆదేశించగా మండల సర్వేయర్ రిపోర్టు 151 సర్కారీ చెరువు అని తేలిందని కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆధారాలను కలెక్టర్, ఏడి కార్యాలయంలో సమర్పించారు. హఠాత్తుగా అవినీతికి పాల్పడిన ఏడి కార్యాలయం అధికారులు అది చెరువు, సర్కారీ 151 కాదని సర్వే నెంబర్ 150 గా మార్చి చెరువు భూమిని కబ్జా చేయడానికి సహకరించారని 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఎ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సంబంధిత అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. 'జనం కోసం' చేసిన ఫిర్యాదును స్వీకరించిన ఏడి రాంరెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే జరుగుతున్న నిర్మాణాలను తహసీల్దార్ ఆపాలి -జనం కోసం రేగుల కుంట, దీప్తిశ్రీనగర్ చెరువులో జరుగుతున్న నిర్మాణాలను నిలిపి శేరిలింగంపల్లి తహసీల్దార్ కఠిన చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు.

# ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి నిరంతరం కృషి

- నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- రాజేంద్రనగర్ డివిజన్ లో 90.20 లక్షల నిధులతో సీసీ రోడ్లకు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 20 (ప్రజా జ్యోతి) :** ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ డివిజన్ లోని న్యూ గ్రీన్ సిటీ కాలనీ, బుద్వేల్ సిగ్నేచర్ అపార్ట్మెంట్ సమీపంలో 90.20 లక్షల నిధులతో సీసీ రోడ్లకు పనులకు సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌ను ప్రతి కాలనీని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా ప్రథమ లక్ష్యం అన్నారు. ప్రజలకు మెరుగైన నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు మంజూ చేసి అభివృద్ధి చేస్తామన్నారు. కాలనీ వాసులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను సైతం వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రెమిడీయేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పరిగి మండల విద్యాధికారి





**పరిగి, జూలై 20 (ప్రజాజ్యోతి) :** మౌలిక భాషా గణిత సామర్థ్యాల నైపుణ్యాలను సాధించడంలో వెనుక బడి ఉన్న విద్యార్థులను ఆదుకోవడానికి ప్రతిరోజు ప్రత్యేకంగా కేటాయించిన సమయమే రెమిడీయేషన్ అని పరిగి మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ వారు ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్స్ కొరకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జడ్.పి.హెచ్.ఎస్ నెంబర్ వన్ పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశం విద్యార్థులకు ప్రత్యక్ష బోధన మార్గదర్శకత్వంతో అభ్యా సనం అలాగే తప్పుల సవరణ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో నేర్చుకోవడం వారికి ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు ప్రోత్సహించడం చేయాలని మండల విద్యాధికారి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమంలో రూప్ ఖాన్ పెట్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ బాలయ్య, జెడ్పిహెచ్ఎస్ నెంబర్ వన్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జ్యోతి, మండల రిసోర్స్ పర్సన్స్ ఎండి ఉస్మాన్ అలీ, ఎం రాజేష్, వెంకట ప్రసాద్, నరేందర్, సీఆర్పీలు చంద్రశేఖర్, శ్రీనివాస్ ఎమ్మార్సీ సిబ్బంది మోహన్ బాబు, శ్రీశైలం, తోపాటు లవివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు 50 శాతం మంది ఈ ఫస్ట్ స్పెల్ కు హాజరయ్యారు. ఫస్ట్ స్పెల్ శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించబడుతుంది. మిగిలిన 50% ఉపాధ్యాయులకు 23వ తేదీ నుండి మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇక్కడ మండల రిసోర్స్ పర్సన్ చెప్పిన బోధన అంశాలు విద్యార్థుల ప్రగతికి ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం

- రూ.1లక్ష 43,200 విలువ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే
- పాఠశాల సిబ్బంది లక్ష రూపాయలు సహాయం అభినందనీయం
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జులై 20 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామ శివారుని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థి సుశాంత్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ 1 లక్ష 43 వేల 200ల రూపాయల విలువ చేసే చెక్కును పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి సమక్షంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు. గత కొన్ని రోజుల క్రితం బషీరాబాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు జరుగుతుండగా విద్యార్థి సుశాంత్‌పై ప్రమాదవశత్తు చెట్టు కొమ్మ విరిగి పడి సుశాంత్ తలపై పడి, తలకు బలమైన గాయం కావడం తో చికిత్స కోసం హైదరాబాద్ లోని ఆలివ్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవలే కోలుకున్న సుమంత్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1లక్ష 43,200 విలువ గల చెక్కు మంజూరైనట్లు చెప్పారు. అప్పట్లో సుశాంత్ వైద్యం కోసం సహాయంగా రూ.20వేల ఆర్థిక సహాయం అందించినట్లు గుర్తు చేశారు. ఇదిలా ఉండగా పాఠశాల సిబ్బంది అందరి సహకారంతో రూ.లక్ష రూపాయల నగదును సుశాంత్ కుటుంబ సభ్యులకు అందించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. దీంతో సుశాంత్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

ఈ కార్యక్రమంలో సుశాంత్ కుటుంబ సభ్యులు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం




**తాండూరు జులై 20 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఈ క్రింద పేర్కొన్న విధముగా అతిథి అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయడం కోసం అర్హులైన అభ్యర్థుల ద్వారా దరఖాస్తులను కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్. వసంత కుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2026--2027 విద్యా సంవత్సరానికి గాను తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహించడం కోసం అతిథి అధ్యాపకులుగా (గెస్ట్ ఫాకల్టీ )సిబ్బందిని భర్తీ చేయడం జరుగుతుందని చెప్పారు. అర్హులైన, అనుభవజ్ఞులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తులను ఈ నెల 22 సాయంత్రం 4 గంటలలోపు కళాశాలలో స్వయంగా సమర్పించాలన్నారు.

సబ్జెక్టుల వారీగా ఖాళీల సంఖ్య: (ఇంగ్లీష్ మీడియం)

ఇంగ్లీషు 2,వాణిజ్యశాస్త్రం 2, కాగా (ఉర్దూ మీడియం)1

రాజకీయశాస్త్రం 1, గణిత శాస్త్రం1, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ 2, హిందీ1, జంతు శాస్త్రం1, వృక్ష శాస్త్రం1, ఉర్దూ1, పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. అభ్యర్థులకు అర్హతలు సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలన్నారు. (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీస అర్హత 50 శాతం మార్కులు ఉండాలన్నారు. పిహెచ్ డి,నీట్,సెట్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది అన్నారు. సంబంధిత సబ్జెక్టులోబోధన అనుభవంఉన్నవారు కోరబడుతున్నారు. బోధన అనుభవం ఉన్న అభ్యర్థులు తప్పనిసరి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

# ఇంకుడు గుంతలు భవిష్యత్ తరాలకు భరోసా










- కొత్తూరు ఎంపీడీవో సిహెచ్ అరుంధతి
- తడి,పొడి చెత్తను వేరు చేయాలి
- మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి
- ఇంకుడు గుంతలు,కంపోస్ట్ యాడ్ ను ప్రారంభించిన ఎంపీడీవో అరుంధతి,సర్పంచ్ నరసింహారెడ్డి

**కొత్తూర్ జులై 20 (ప్రజా జ్యోతి) :** భూగర్భ జలాలు పెంపొందించి భవిష్యత్ తరాలకు భరోసానిచ్చేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయిస్తున్నామని ఎంపీడీవో సిహెచ్ అరుంధతి అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతలు,వ్యర్థాల ఉత్పత్తి కంపోస్టు తయారీకోసం ఏర్పాటుచేసిన కేంద్రాన్ని పరిశీలించి ఎంపీడీవో అరుంధతి తో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. అలాగే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంట్లో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే చెత్తను ఇంట్లోనే వేరు చేసి బుట్టల ద్వారా గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని వారు సూచించారు. చెత్తను సేకరించి ట్రాక్టర్ ద్వారా మల్లాపూర్ డంపు యార్డు వద్ద పొడి చెత్తలోని డబ్బాలు, అట్టముక్కలు,ఇతర వస్తువులను డీఆర్‌సీసీకి తరలించాలన్నారు. తడి చెత్తను స్థానికంగా ఉన్న వర్మికంపోస్టు పిట్స్ ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చాలన్నారు. పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను కార్మికులు తప్పకుండా సేకరించి వంద శాతం సెగ్రిగేషన్ చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సుహాసిని,ఎంపీఓ కృష్ణ కాంత్ రెడ్డి,సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి,ఉప సర్పంచ్ స్వరూప,సెక్రటరీ విక్రం రెడ్డి, వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్, సురేందర్ రెడ్డి,వరుణ్ గౌడ్,చిర్ర ప్రశాంత్, సంతోష,నాయకులు పాపిరెడ్డి,పెంటా రెడ్డి,దామోదర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,విట్టల్ రెడ్డి,కమల్ రెడ్డి,చిర్ర సుదర్శన్,చిర్ర యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ



**హైదరాబాద్, జూలై 20 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హరిబోలిలోని రిఫాయం హైస్కూల్‌లో అవగాహన సదస్సు, సుధా టాకీస్ నుంచి శాలిబండ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి, ప్రధాన వక్త డాక్టర్ సి.ఉమా మహేశ్వర్ రెడ్డి, మొఘల్‌పురా ఎస్ఐ పి.సాయికుమార్ ప్లాస్టిక్ వల్ల ఆరోగ్య, పర్యావరణానికి కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షత వహించగా, వ్యాసరచన విజేతలను సన్మానించారు. పాతబస్తీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఉత్తం కొటారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిద్ధేష్ ముదిరాజ్, మహమ్మద్ అక్తర్ షరీఫ్, ఎస్.పుల్లారెడ్డి, కె.నీరజ, ఎం.విద్యావతి, మొహమ్మద్ షాహిద్ అలీ, కె.రవీందర్, జి.వేణుగోపాల్, కె.శ్యామ్‌రావు ముదిరాజ్, బిచ్చుకారి సూర్య, ఎం.చంద్రకళ, ఆర్.వసంత, ఎస్.వెంకట్‌రెడ్డి, పి.వి.ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు బంగారు అవకాశం

- ఉచిత నైపుణ్య శిక్షణలతో ఉపాధి హామీ
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్, ప్రతినిధి జూలై 20(ప్రజాజ్యోతి) :** గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు పెంచి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైకోర్ (టిఆర్ఐసిఓఆర్) ద్వారా ఉచిత నైపుణ్యాభి వృద్ధి శిక్షణలను జిల్లాలో విస్తృతంగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, తెలిపారు. వ్యవసాయం, బ్యూటీ అండ్ వెల్నెస్, అప్పారెల్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ, టెలికాం, లాజిస్టిక్స్, ఐటీ, ఐటీఈఎస్, ఆటోమొబైల్ వంటి పలు రంగాలలో మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణలు అందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10,500 మంది నిరుద్యోగ గిరిజన యువతకు ఈ శిక్షణలు అందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. జాతీయ నైపుణ్య అర్హతా చట్రం (ఎన్ఎస్‌క్యూఎఫ్) ప్రమాణాలకు అనుగుణంగా గుర్తింపు పొందిన సంస్థల ద్వారా శిక్షణలు నిర్వహించబడతాయని, శిక్షణ పూర్తయ్యాక ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన అర్హులైన గిరిజన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిస్తూ, ఆసక్తి గల వారు ఈ నెల 25లోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (డిటిడిఓ) కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8464006666 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# కొడిచెర్ల తాండలో విద్యార్థులకు కంటి వైద్య శిబిరం ఏర్పాటు

- ఎల్వి ప్రసాద్ సౌకర్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కొడిచెర్ల తాండ సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్



**కొత్తూర్ జులై 20 (ప్రజాజ్యోతి) :** కొత్తూరు మండలంలోని కొడిచెర్ల తాండలో సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ సహకారంతో వారం రోజులు నుండి తాండలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది, స్థానిక ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, కంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది విద్యార్థులు,సిబ్బందికి కంటి పరీక్షలు చేశారు. దృష్టి లోపం, కంటి ఇన్‌ఫెక్షన్లు,వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు కంటి ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శాంతి రవి నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థులు,తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల డివిజన్ గోపన్ పల్లి తండాలో మంచినీటి సమస్యపై ప్రజావాణిలో ఫిర్యాదు

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్**




**శేరిలింగంపల్లి, జూలై 20 (ప్రజాజ్యోతి) :** నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి, గోపన్‌పల్లి తండా ప్రాంతాల్లో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్,స్థానిక ప్రజలతో కలిసి హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్‌బీ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ మాట్లాడుతూ....గోపన్‌పల్లి, గోపన్‌పల్లి తండా ప్రాంతాల ప్రజలు గత కొన్ని నెలలుగా తీవ్రమైన తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను అత్యవసరంగా పరిష్కరించి, ప్రజలకు సక్రమంగా మంచినీటి సరఫరా అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. దీనిపై స్పందించిన హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్లు సమస్యను సానుకూలంగా స్వీకరించి,సంబంధిత పనులను వెంటనే ప్రారంభించి,వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# శివాలయ నగర్‌లో ఇళ్ల కూల్చివేత తాత్కాలికంగా నిలిపివేత..

**బాధితులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ భరోసా**



**కుత్బుల్లాపూర్ జులై 20 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సాయిబాబా నగర్ డివిజన్ లోని శివాలయ నగర్, సర్వే నంబర్ 49లో నివసిస్తున్న నిరుపేదల ఇళ్లను రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తున్నారన్న సమాచారంతో స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కూల్చివేత పనులు చేపడుతున్న స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ మరియు ఇతర రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులతో ఆయన మాట్లాడి, నిర్మాణాల కూల్చివేతను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ మనో చౌదరితో మాట్లాడి బాధితుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రెవెన్యూ అధికారులు కూల్చివేత చర్యలను తాత్కాలికంగా నిలిపివేసి వెనుదిరి. అనంతరం బస్తీవాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు తమ సమస్యపై స్పందించి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, జులై 20 (ప్రజాజ్యోతి ) ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రమిశ్రా.. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా..




అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధి కారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 313 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 100 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజులకు పైబడి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కోర్టు కేసులు, సీఎం ఆఫీస్, ట్విట్టర్లో వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను లాగిన్ లో అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు.

## సాగునీటి కోసం బీఆర్ఎస్ ఆందోళన

### సుంకె రవిశంకర్‌తో పాటు పలువురు నేతల అరెస్ట్

కొడిమ్యాల, జూలై 20,(ప్రజాజ్యోతి): వరద కాలువ ద్వారా సాగునీటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ రైతులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను పోలీసులు సోమవారం ప్రివెంటివ్ అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే సమాచారంతో బీఆర్ఎస్ నాయకులు దొంగలమర్రి వద్ద కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దీంతో పోలీసులు సుంకె రవిశంకర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని గంగాధర



పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, సాగునీరు అందక కొడిమ్యాల, మల్యాల మండలాల్లో రైతుల నారు మడులు ఎండిపోతున్నాయని, ప్రభుత్వం తక్షణమే వరద కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులు, నిర్బంధాలతో రైతుల పక్షాన జరుగుతున్న ఉద్యమాలను అణచివేయలేరని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

## నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి

### – మండల వ్యవసాయాధికారి పి. జ్యోతి

కొడిమ్యాల, జూలై 20 (ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందిం





చుకోవాలని మండల వ్యవసాయాధికారి పి. జ్యోతి సూచించారు. సోమవారం మండలంలోని గౌరాపూర్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించి, అనంతరం పత్తి, కంది పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలు, బోర్లలో నీటి మట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో వరి సాగును పరిమితం చేసి జొన్న, పెసలు, మినుములు, కంది, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి తక్కువ నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే ఆయిల్‌పామ్, కూరగాయల సాగు, ఫార్మ్‌పాండ్స్ ఏర్పాటుపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ రాజేష్, పంచాయతీ కార్యదర్శి పావని, రైతులు పాల్గొన్నారు.

## పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేసిన కోరుట్ల ప్రజలకు అభినందనలు

### ప్రజల ఆదరణే తెలంగాణ రాష్ట్ర సేనకు బలం

కోరుట్ల, జూలై 20 ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభను విజయవంతం



చేసిన కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర సేన సీనియర్ నాయకులు, అజర్ భాయ్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అజారుద్దీన్ (అజర్ భాయ్) హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సభకు అన్ని వర్గాల ప్రజలు, యువత, మహిళలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి అపూర్వ విజయాన్ని అందించారని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసం, ఆశీర్వాదం, మద్దతే తమకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.అలాగే అజర్ భాయ్ వెల్ఫేర్ ఫౌండేషన్ కార్యకర్తలు సభ విజయవంతానికి ఎంతో కృషి చేశారని, వారి సేవాభావం, క్రమశిక్షణ, అంకితభావం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమ నిర్వహణలో



ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరింత చిత్తశుద్ధితో పనిచేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్యే ఉంటామని అజారుద్దీన్ స్పష్టం చేశారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి, యువత ఉపాధి, సామాజిక సేవ, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ప్రజల ఆశీస్సులు, సహకారం ఇలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న డాక్టర్ ఎడవల్లి కృష్ణ

### మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ నుంచి విద్యారంగ సేవలకు అరుదైన గుర్తింపు

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 20 ప్రజాజ్యోతి: విద్యారంగం, సామాజిక సేవలో విశిష్ట సేవలు అందిస్తున్న మదర్ థెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ



వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎడవల్లి కృష్ణకు అమెరికాకు చెందిన మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ (పీహెచ్‌డీ ఇన్ ఎడ్యుకేషన్) ప్రదానం చేసింది. న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో నిర్వహించిన ఇండో ఇంటర్నేషనల్ ఇంటెలెక్చువల్ కాన్క్లేవ్ కాన్వొకేషన్ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు, రిజిస్ట్రార్ చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు.

విద్యారంగ అభివృద్ధికి, నాణ్యమైన విద్య అందించడంలో మదర్ థెరిసా విద్యాసంస్థల ద్వారా చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా విద్య, వైద్యం, రక్తదాన శిబిరాలు, పేదల సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎడవల్లి కృష్ణ విశేష సేవలు అందిస్తున్నారు. ఎంజేఎఫ్ లయన్‌గా లయనిజంలో ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. భవిష్యత్తులో లయన్స్ సంస్థలో గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని లయన్స్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూకేఎఫ్ ప్రతినిధులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు, తెలుగు రాష్ట్రాల ప్రజలు డాక్టర్ ఎడవల్లి కృష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విద్య, సేవా రంగాల్లో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 20 ప్రజా జ్యోతి: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరం రూమ్ నెంబర్ 105 లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. గోదావరిఖని కు చెందిన ఎం. శ్రీలత తనకు నర్సింగ్ రంగంలో విద్యా అర్హత అనుభవం ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ పోస్ట్ ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన గడ్డం పద్మ, కోట ఉషశ్రీ తమ తల్లి పేరు మీద దూళికట్ట గ్రామ శివారు సర్వేనెంబర్ 591 లో ఉన్న ఎకరం 12 గుంటల భూమి తమ చెల్లెలు తమకు తెలియకుండా విక్రయించిందని ఆ పొలాలను తమ పేరు మీద విరాసత్ కింద చేయాలనే కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తంగళ్ళ కుమారస్వామి గ్రామపంచాయతీ కార్యాలయం మిగులు పనులు, గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు 2023 నుంచి పెండింగ్




ఉన్నాయని, ఆ నిధులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన బొడ్డుపల్లి శ్యామల తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నీళ్లు ఇవ్వడంలో సర్కారు విఫలం

### తక్షణమే డి–83, డి–86 కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలి

### రైతుల సమస్యలపై బీజేపీ ఆగ్రహం

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 20 ప్రజా జ్యోతి: పెద్దపల్లి జిల్లాలోని డి–83, డి–86 కాలువల ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో రాష్ట్ర



ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటితో పాటు రైతులకు అవసరమైన వ్యవసాయ విద్యుత్‌ను కూడా నిరంతరంగా సరఫరా చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. వెంటనే డి–83, డి–86 కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, రైతులకు అండగా నిలుస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు శనిగరం రమేష్, జిల్లా నాయకులు కంకణాల జ్యోతి బాస్, భూషణ్, వేణి శ్రీనివాస్ గౌడ్, తూడి రవీందర్, మనోహర్, కొమ్మరిశెట్టి రమేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట పంటల సాగుకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలి

ఎండపల్లి,జూలై 20, ప్రజాజ్యోతి, మెట్ట పంటల సాగుకు, రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సూచించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని గుల్లకోట, మారేడుపల్లి



ముంజంపల్లి పడకల్ గ్రామాలలో సోమవారం రోజున మెట్ట పంటల సాగుపై మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్ మౌనిక లావణ్య పలు గ్రామాల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవని నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో సాగయ్యే మెట్ట పంటలను ప్రాధాన్యంగా సాగు చేయాలని ఆయిల్ ఫామ్ పెసరు మినుములు, కందులు సోయాబీన్ వేరుశనగ జొన్న పొద్దుతిరుగుడు వంటి పంటలు తక్కువ నీటితో అధిక దిగుబడిని అందిస్తాయని వీటి సాగుతో పెట్టుబడి భారం తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందనీ తెలిపారు, ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు రైతులు పాల్గొన్నారు,

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

కొడిమ్యాల, జూలై 20, (ప్రజాజ్యోతి): మండలం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్



నాయకుడు మ్యాకల మల్లేశం యాదవ్ ఇటీవల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరెడ్ల గౌతమ్ రెడ్డి, బొక్కెన కిషన్, గట్ల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోతు చెరువు మరమ్మతు చేపట్టాలి...ప్రజావాణిలో వినతి

కొడిమ్యాల, జూలై 20, (ప్రజాజ్యోతి): మండలంలోని గంగారాం తండా గ్రామపంచాయతీ పరిధిలోని పోతు చెరువు కట్టను వెంటనే మరమ్మతు చేయాలని సర్పంచ్ వినోద్ నాయక్ గ్రామస్తులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. 2022లో భారీ వర్షాలకు చెరువు కట్ట తెగిపోవడంతో అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టకపోవడంతో సుమారు 600 ఎకరాల



సాగుకు నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే అటవీ ప్రాంతంలో ఉన్న ఈ చెరువుపై వన్యప్రాణులు కూడా ఆధారపడుతున్నందున అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తేజావత్ రాజు, అజ్మీర్ మల్లేష్, అజ్మీర్ రాజ్య, లౌడియ రఘుపతి, తేజావత్ నరేష్, లౌడియ తిరుపతి పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట జూలై 20 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఆధ్యాపకుల నియామకానికి అర్హుల నుంచి దరఖాస్తులను



ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి .విజయలక్ష్మి సోమవారం తెలిపారు. కామర్స్ 1, కంప్యూటర్ సైన్స్ & అప్లికేషన్స్–2, ఇంగ్లీష్–1, తెలుగు–1 సబ్జెక్టులలో పిజి 55%, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50% మార్కులు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులను గంభీరావుపేట డిగ్రీ కళాశాలలో అందజేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ శుక్రవారం 24 న సిరిసిల్ల ప్రభుత్వ (అగ్రహారం)డిగ్రీ కళాశాలలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

### నాగులవంచలో హాస్టల్
## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**చింతకాని జులై 20(ప్రజాజ్యోతి) :** షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలుర వసతి గృహం నాగులవంచలో హాస్టల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు నిర్వహించారు ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వసతి గృహ సంక్షేమ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతి సౌకర్యాలను ఉపయోగించుకుని చదువులో రాణించాలని మన వసతిగృహంలో పదో తరగతిలో గత మూడు సంవత్సరాలుగా 100% ఫలితాలు తీసుకురావడం జరిగిందని ఈ సంవత్సరం కూడా 100% ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరినారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, మంచి అలవాట్లు నేర్చుకోవాలని ఉత్తమ ఫలితాలు సాధించాలని విశాలమైన గదులు అన్ని రకాల సౌకర్యాలు మెనూ ప్రకారం భోజనం ప్రతినెల విద్యార్థులకు వైద్య పరీక్షలు, మరియు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం సొంత పిల్లలుగా చూసుకుంటున్న వసతి గృహ సంక్షేమ అధికారిను మరియు వారి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు సిబ్బంది దిలీప్,మహేందర్,వినయ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో
## పాల్గొన్న మత్కేపల్లి మార్కెట్ కమిటీ ప్రతినిధులు



**చింతకాని జులై 20(ప్రజాజ్యోతి) :** కొణిజర్ల మండలం అంజనాపురంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండెల నాగార్జున,గాంధీనగర్ ఉపసర్పంచ్ వంగూరు రమేష్, తాళ్లూరి రమేష్, నెల్లూరి కోటేశ్వరరావు, కొల్లి సీతయ్య,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించి, ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన యంత్రాలు,ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ విధానం, ఉత్పత్తి ప్రక్రియ, రైతులకు అందించే సేవలు మరియు పరిశ్రమ నిర్వహణపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశ్రమ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని వారు అభిప్రాయపడ్డారు.

### కూసుమంచి డీసీసీబీ శాఖ
## మేనేజర్ మల్లెల స్రవంతికి అవార్డు



**పాలేరు ఆర్‌సీ జూలై20 ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నిర్వహించిన శాఖ మేనేజర్ల సమీక్ష సమావేశంలో కూసుమంచి శాఖ మేనేజర్ మల్లెల స్రవంతి ప్రతిభకు గుర్తింపుగా అవార్డును అందుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో శాఖ సాధించిన వ్యాపార వృద్ధి, గోల్డ్ లోన్లు, రికవరీలు ఖాతాదారుల సేవల్లో చూపిన అత్యుత్తమ పనితీరుకు ఈ పురస్కారం లభించింది. కూసుమంచి శాఖకు ఈ గౌరవం దక్కడం పట్ల బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు హర్షం వ్యక్తం చేశారు. మల్లెల స్రవంతి సాధించిన ఈ విజయం ఇతర శాఖలకు సైతం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో
## కరపత్రాలను ఆవిష్కరించిన గద్దల రమేష్

☆ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్

**అశ్వరావుపేట జూలై 20 ప్రజాజ్యోతి** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అశ్వరావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ నెల 26 న ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల మరియు జిల్లా ఎస్సీ సెల్



నూతన కార్యవర్గ కమిటీల పదవీ స్వీకార మహోత్సవం సందర్భంగా రూపొందించిన కరపత్రాలను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ, పదవీ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్, మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారు, అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బూసి పాండురంగ జిల్లా జనరల్ సెక్రటరీ భారతి, సెక్రటరీ జగదీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ దిశ కమిటీ సభ్యురాలు ఏసుమణి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, తగరం రాజేష్, ధారా రవి, చేపల మడుగు రాములు, పాలకుర్తి రవి, తనగల తిరుపతిరావు, ఇనుపనూరి జమలయ్య, కొండ్రు చిన్న వెంకటేశ్వర్లు, సాధాశివా తదితరులు పాల్గొన్నారు.

### గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయికి
# ఎదిగిన ధర్మ గీత ఇన్స్టిట్యూట్ అధినేతలు!

☆ మారుమూల పల్లె మేడిపల్లి కీర్తిని అంతర్జాతీయ స్థాయికి చాటిన అన్నదమ్ములు

☆ జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో స్వదేశంలో విద్యా విప్లవం

☆ ఖమ్మం జిల్లా విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాల కల్పనే ధ్యేయం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కృషి, పట్టుదల, సమాజం పట్ల బాధ్యత ఉంటే మారుమూల గ్రామం నుండి కూడా ప్రపంచ స్థాయిని శాసించవచ్చని నిరూపించారు 'ధర్మ గీత ఇన్స్టిట్యూట్' అధినేతలు. ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలానికి చెందిన ఒక మారుమూల పల్లెటూరు 'మేడిపల్లి'. అలాంటి చిన్న గ్రామం నుండి ప్రయాణాన్ని ప్రారంభించి,నేడు ప్రపంచ వేదికపై తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకోవడమే కాకుండా, తాము నేర్చుకున్న అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వదేశీయులకు అందించాలనే ఉన్నత ఆశయంతో అడుగులు వేస్తున్నారు. ఆ సంస్థ నిర్వాహకులు.

**ఒకే మాట.. ఒకే బాట: ఆదర్శ అన్నదమ్ములు**

మేడిపల్లి గ్రామానికి చెందిన పోతునూక మధుసూదన్ రావు, సుజాత దంపతుల ద్వితీయ కుమారుడు శ్రీనాథ్, అలాగే పోతునూక నాగేశ్వరరావు, (లేట్ )జ్యోతి దంపతుల ప్రథమ కుమారుడు రాంప్రసాద్. వీరిద్దరూ వరసకు అన్నదమ్ముల పిల్లలైనప్పటికీ, చిన్ననాటి నుండి ఒకే తల్లి బిడ్డల్లా పెరిగారు. "ఒకే మాట.. ఒకే బాట" అనే సిద్ధాంతంతో, పరస్పర నమ్మకం, ఒకే విధమైన ఉన్నత ఆశయాలతో వ్యాపార, విద్యా రంగాలలో దూసుకుపోతున్నారు. వీరి నడుమ ఉన్న అనుబంధం, ఒకరికొకరు ఇచ్చుకునే మద్దతు నేటి సమాజంలో ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తోంది.పల్లెటూరి నుండి జర్మనీ వరకు విద్యా ప్రస్థానంశ్రీనాథ్, రాంప్రసాద్ ఇద్దరూ చిన్నప్పటి నుంచే చదువుపై అమితమైన శ్రద్ధ కనబరిచారు. ప్రాథమిక విద్యను తమ సొంత గ్రామమైన మేడిపల్లిలోనే పూర్తి చేశారు. గ్రామీణ వాతావరణంలో పెరిగినప్పటికీ, వారి ఆలోచనలు ఎప్పుడూ ఉన్నతంగా ఉండేవి. ఆ పట్టుదలతోనే ఉన్నత చదువుల కోసం పట్టణాలు, నగరాలకు చేరుకుని, తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఆ తర్వాత అంతర్జాతీయ అవకాశాలను అందుకుని గ్లోబల్ లీడర్లుగా ఎదిగి, చివరకు జర్మనీ దేశంలో స్థిరపడ్డారు.జర్మనీ సాంకేతికతతో 'ధర్మ గీత ఇన్స్టిట్యూట్' స్థాపన జర్మనీ లాంటి అభివృద్ధి చెందిన దేశంలో స్థిరపడినప్పటికీ, వారి మనసంతా ఎప్పుడూ భారతదేశంపై, ముఖ్యంగా తమ సొంత ప్రాంత ప్రజలపైనే ఉండేది.జర్మనీలో అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని,ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను మన దేశంలోని విద్యార్థులకు, యువతకు అందించాలనే తపన ఇరువురిలో మొదలైంది. ఆ తపన, ఆలోచనల నుండే పురుడుపోసుకున్నదే 'ధర్మ గీత ఇన్స్టిట్యూట్'. హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభమైన ఈ సంస్థ, ప్రస్తుతం అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణను అందిస్తోంది. ముఖ్యంగా జర్మన్ టెక్నాలజీ, భాషా నైపుణ్యాలైన ఏ1 నుండి జ1 (ఏ1 శీ జ1) స్థాయి వరకు అత్యంత నిపుణులచే ఇక్కడ శిక్షణ ఇవ్వబడుతోంది. జర్మనీ వెళ్లాలనుకునే విద్యార్థులకు, నిపుణులకు ఈ గ్లోబల్ పరిజ్ఞానం ఒక వరంగా మారింది.మేము ఎంత ఎదిగినా మా మూలాలు మా పల్లెలోనే ఉన్నాయి. జర్మనీలో ఉన్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని చూసినప్పుడు,మా దేశంలోని యువతకు కూడా ఇటువంటి అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతోనే 'ధర్మ గీత ఇన్స్టిట్యూట్'ను స్థాపించాము."

**– శ్రీనాథ్ రాంప్రసాద్ (అధినేతలు)**

సొంత జిల్లాపై మక్కువ.. ఖమ్మంలో సేవలకు సన్నద్ధం హైదరాబాద్‌లోనే కాకుండా, తమ జన్మభూమి అయిన ఖమ్మం జిల్లా విద్యార్థులకు కూడా ఇదే స్థాయి అంతర్జాతీయ శిక్షణను, గ్లోబల్ నైపుణ్యాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నారు. ఖమ్మం చుట్టుపక్కల ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలను అందుకోవాలనే సంకల్పంతో త్వరలోనే ఖమ్మంలో కూడా తమ సేవలను విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.మట్టి వాసనపై మక్కువ.. **వ్యవసాయంలోనూ ఆదర్శం**

సాంకేతిక రంగంలో ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, పోతునూక రాంప్రసాద్‌కు పల్లెటూరి మట్టి వాసనపై, వ్యవసాయంపై ఉన్న మక్కువ తగ్గలేదు. ఒకవైపు అంతర్జాతీయ విద్యా సంస్థను నడుపుతూనే, మరోవైపు స్వయంగా వ్యవసాయం చేస్తూ భూమిని నమ్ముకుని జీవిస్తున్నారు. ఆధునికతను అందిపుచ్చుకుంటూనే సంప్రదాయాన్ని,వ్యవసాయాన్ని గౌరవిస్తూ ఆయన సాగిస్తున్న ఈ ప్రయాణం యువతకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది.

**ప్రజల హర్షం -- దిగ్విజయం కావాలని ఆకాంక్ష**

గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి, తిరిగి సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ఉన్న శ్రీనాథ్,రాంప్రసాద్ ల తపనను మేడిపల్లి గ్రామ ప్రజలతో పాటు, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా ప్రజలు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.జర్మనీ టెక్నాలజీ (ఏ1-జ1) పరిజ్ఞానాన్ని అందిస్తూ, విద్యా రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలికిన వీరి 'ధర్మ గీత ఇన్స్టిట్యూట్' భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించాలని ప్రజలు,ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.

# మైనర్ గిరిజన బాలికపై అత్యాచారం

☆ పోక్సో కేసు నమోదు.. నిందితుడి కోసం పోలీసుల గాలింపు




**అశ్వరావుపేట, జూలై 20 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో మైనర్ గిరిజన బాలికపై అత్యాచారం జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టంలోని సంబంధిత నిబంధనలతో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, 16 ఏళ్ల గిరిజన బాలిక కొంతకాలంగా అశ్వరావుపేటలో నివసిస్తూ ఓ ప్రైవేట్ దుకాణంలో పనిచేస్తోంది. ఈ నెల 19వ తేదీ రాత్రి ఓ బంధువును ఆస్పత్రిలో పరామర్శించి తిరిగి వెళ్లేందుకు బస్టాండ్ వద్ద వేచి ఉండగా, గత పరిచయం ఉన్న యువకుడు ద్విచక్ర వాహనంపై ఇంటి వద్ద దింపుతానని చెప్పి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మార్గమధ్యంలో నిర్మానుష్య ప్రాంతంలో వాహనం ఆపి, బాలిక అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ బలవంతంగా అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. అనంతరం ఆమెను తిరిగి బంధువుల నివాసం సమీపంలో దింపి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిసింది. ఆ తర్వాత తీవ్ర అస్వస్థతకు గురైన బాలిక జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో, వారు వెంటనే పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, పోక్సో చట్టంతో పాటు బీఎన్ఎస్‌లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మైనర్‌పై లైంగిక దాడి కేసు కావడంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, అతడిని త్వరలోనే అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# పాడుబావిని పూడ్చివేసి అంగన్‌వాడీ కేంద్రం నిర్మించాలి

☆ సర్పంచ్, ఐటీసీ పీఎస్‌పీడీ అధికారులకు వార్డు ప్రజలు, బిఆర్ఎస్ నాయకుల వినతి



**బూర్గంపహాడ్, జూలై 20 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని సారపాక గ్రామంలో నాలుగో వార్డులో గత 45 సంవత్సరాల క్రితం త్రవ్వించిన బావి ప్రస్తుతం పూర్తిగా వాడుకలో లేక పాడుబడిపోయిందని, ఆ బావిని వెంటనే పూడ్చివేసి ఆ స్థలంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించాలని కోరుతూ నాలుగో వార్డు ప్రజలు, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సర్పంచ్‌తో పాటు ఐటీసీ పీఎస్‌పీడీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఒకప్పుడు త్రాగునీటి అవసరాలకు ఉపయోగపడిన ఈ బావి ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. బావిలో నిల్వ ఉన్న నీరు దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు, ఈగలు అధికంగా వ్యాపించి కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు. దీంతో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలో చిన్నారుల కోసం అంగన్‌వాడీ కేంద్రం అవసరం ఉందని, వాడుకలో లేని బావిని పూడ్చివేసి అదే స్థలంలో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన సర్పంచ్, ఐటీసీ పీఎస్‌పీడీ ప్రతినిధులు సమస్యను పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి వచ్చిన చేతి పంపులు

☆ ఎంపీ రవిచంద్ర నిధులతో నీటి సమస్యకు పరిష్కారం





**చర్ల, జూలై 20:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తన ప్రత్యేక నిధుల ద్వారా 8 చేతి పంపులను మంజూరు చేయగా గత నెలలో కుదునూరు, ఆర్.కొత్తగూడెం, కలివేరు, తిప్పాపురం, పాత చర్ల, లింగాపురం, పాడురాళ్లగూడెం తదితర గ్రామాల్లో సుమారు రూ.20 లక్షల వ్యయంతో మంచినీటి బోర్లు తవ్వించి చేతి పంపుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తెలిపారు. సోమవారం మిగిలిన సామగ్రిని అమర్చడంతో అన్ని చేతి పంపులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని బోర్ల నుంచి పుష్కలంగా నీరు వస్తుండటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు కృతజ్ఞతలు తెలిపారు అని అన్నారు. ఆర్.కొత్తగూడెం ఎస్సీ కాలనీకి చెందిన కూరపాటి వీర్రాజు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమని అధికారంలో లేకపోయినా ప్రజల సమస్యలను గుర్తించి సుమారు 200 అడుగుల వరకు బోర్లు వేయించి నీటి సమస్యను తీర్చిన ఎంపీ రవిచంద్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ చర్ల మండలంలోని ప్రతి పంచాయతీ నుంచి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఇంకా తాగునీటి సమస్యలు ఉన్న పంచాయతీలకు రెండో విడతలో కూడా చేతి పంపులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని అన్నారు.



# "జర చూడండ్రి కలెక్టర్ సాబ్"

☆ ఫుట్‌పాత్ దుకాణాల్లో విచ్చలవిడిగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగం!

☆ గ్యాస్ కొరతతో సామాన్యులు ఇబ్బందులు

☆ వ్యాపార అవసరాలకు మాత్రం డొమెస్టిక్ సిలిండర్లే!

☆ డీటీ పర్యవేక్షణ ఎక్కడ? అధికారులు ఎందుకు మౌనం?





**అశ్వాపురం, జులై 20, ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం, మణుగూరు మండలాల్లో గృహ వినియోగానికి ఉద్దేశించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు ఫుట్‌పాత్ హోటళ్లు, రెస్టారెంట్లు, నూడిల్స్ సెంటర్లు తదితర వ్యాపార సంస్థల్లో విచ్చలవిడిగా వినియోగిస్తున్నట్లు కనిపిస్తోంది. ఒకవైపు గ్యాస్ కొరతతో సామాన్య ప్రజలు సిలిండర్ల కోసం ఎదురుచూస్తుంటే, మరోవైపు వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ సిలిండర్లు బహిరంగంగానే ఉపయోగిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చట్టరీత్యా నేరమైనప్పటికీ, కొందరు వ్యాపారులు నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చినా, సంబంధిత అధికారులు స్పందించిన దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొందరు ప్రజలు "ముడుపుల వల్లే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా?" అనే అనుమానాలను కూడా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, మండలాల్లో డిప్యూటీ తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంపై కూడా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నెలలు గడుస్తున్నా డిప్యూటీ తహసీల్దార్ కార్యాచరణ కనిపించడం లేదని, అసలు డిప్యూటీ తహసీల్దార్ ఉన్నారా? లేరా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి, డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

– కొడంగల్‌లో కలెక్టర్, ఎస్పీ ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్

వికారాబాద్ ప్రతినిధి, జూలై 20( ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 21న వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల, హకీంపేట్ ప్రాంతాల్లో





పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం పరిశీలించనుండగా, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, , జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన మార్గం, హెలిప్యాడ్, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రాంతాలను సందర్శించి, సంబంధిత శాఖల అధికారులతో భద్రత, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ సీఎం పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైందని, ఎలాంటి లోపాలకు తావులేకుండా బందోబస్తు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి కార్యక్రమ ప్రాంగణాల వరకు కట్టుదిట్టమైన భద్రత కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, యాంటీ సాబోటాజ్ తనిఖీలు, యాక్సెస్ కంట్రోల్, బారికేడింగ్, పార్కింగ్ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, డీఎస్పీలు శ్రీనివాస్, జానయ్య, అంజయ్య, యాదయ్య, శ్రీనివాస్, కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్ఖానా ప్రభుత్వ బాలికల పాఠశాలకు రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే శ్రీగణేష్ శంఖుస్థాపన

బోయిన్ పల్లి, జూలై 20 (ప్రజా జ్యోతి): కార్ఖానాలోని ప్రభుత్వ బాలికల పాఠశాల అభివృద్ధికి రూ.30 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరవడంతో చేపట్టనున్న పలు మౌలిక సదుపాయాల పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



సోమవారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా పాఠశాలలో అవసరమైన అభివృద్ధి పనులను ఈ ప్రత్యేక నిధులతో త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేసే కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ మరమ్మతులకు రంగం సిద్ధం..

మొదటిపేజీ తరువాయి..

ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని అత్యున్నత సాంకేతిక సంస్థలు నేల స్వభావం, పునాదులు, కాంక్రీట్ నిర్మాణం, ఇతర నిర్మాణ భాగాలపై విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆ పరీక్షలు దాదాపు పూర్తయ్యాయని, వాటి ఫలితాలను ఐఐటీ బొంబాయికి పంపించగా, అక్కడ నిపుణులు సమగ్ర పునరుద్ధరణ డిజైన్లను సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం దయాఫ్రం వాల్ నిర్మాణం పునరుద్ధరణలో భాగం కావచ్చని భావిస్తున్నప్పటికీ, అన్ని సాంకేతిక నివేదికలను పరిశీలించిన అనంతరమే తుది మరమ్మతుల విధానాన్ని నిర్ణయిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక పర్యవేక్షణ కమిటీ, జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ , కేంద్ర జల సంఘం సూచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. పునరుద్ధరణ పక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత సైన్యంలో సేవలందించిన అనుభవజ్ఞులైన ఇంజినీర్ల సేవలను ప్రభుత్వం వినియోగిస్తోందని, కల్నల్ పరిక్షిత్ మెహ్రా నేతృత్వంలోని సమన్వయ కమిటీ పరీక్షలు, సాంకేతిక ప్రణాళికలను పర్యవేక్షిస్తూ పారదర్శకత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. ÷–రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని పునరుద్ఘాటించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాస్త్రీయ పరీక్షలు, నిపుణుల రూపకల్పన, చట్టబద్ధ భద్రతా అనుమతులు పూర్తయిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ కీలక ప్రాజెక్టును శాశ్వత భద్రతతో పునరుద్ధరించి రాష్ట్ర అవసరాలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

# డెక్కన్ లయన్స్ క్లబ్ 41వ అధ్యక్షుడిగా ఏమిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

తలకొండపల్లి బిడ్డకు హైదరాబాద్ లో అరుదైన గౌరవం

రంగారెడ్డి జూలై 20 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు ఏమిరెడ్డి.వెంకటేశ్వర్ రెడ్డి (ఎస్ఎన్ కార్ డెకర్స్ చంపాపేట్ యాజమాని) లయన్స్



ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ ఎంజేఎఫ్ 2026–27 సంవత్సరానికి 41వ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.లైన్స్ సెక్రటరీగా మనీషా సింగ్, ట్రెజరర్ గా సి.నవీన్ కుమార్ ను ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 41వ క్లబ్ టీమ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన రోజే 10 మంది కపుల్స్ ను, మరో ఐదుగురిని లయన్స్ క్లబ్ సభ్యులుగా చేర్పించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా నాయకులు,మాజీ జిల్లా గవర్నర్లు,జోన్, రీజియన్ చైర్‌పర్సన్లు, పలువురు లయన్స్ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆశయాలకు అనుగుణంగా విద్య, వైద్యం,పర్యావరణ పరిరక్షణ,రక్తదాన శిబిరాలు,పేదలకు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి సభ్యుడిని సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి



సమాజానికి మరింత చేరువయ్యేలా క్లబ్‌ను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. చుక్కాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అంతర్జాతీయ సేవా సంస్థలో ప్రతిష్ఠాత్మక బాధ్యతలు చేపట్టడం పట్ల మండల ప్రజలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎం.రాజగోపాల్ రెడ్డి (పీఎంజేఎఫ్), న్యూ మెంబర్స్ ఇండక్షన్స్ ఆఫీసర్ డాక్టర్.బండారు ప్రభాకర్ (పిఎంజెఎఫ్), రీజియన్ చైర్ పర్సన్స్ మనోహర్,జోనల్ రీజియన్ పర్సన్ దిలీప్ కుమార్,లైన్స్ సభ్యులు శివగోపాల్, కృష్ణ ప్రతాప్ సున్ముక్తసేన్,సుధాకర్ రెడ్డి,నవీన్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఊహించని పరిణామం

మొదటిపేజీ తరువాయి..

లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్ నేషనల్ అకాడమీ చర్యలు తీసుకుంది. కృష్ణారెడ్డిని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. నేషనల్ పోలీస్ అకాడమీ ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం మేరకు ఉదయ్ కృష్ణా రెడ్డిని ఎన్‌పీఏ నుంచి అధికారులు పంపించేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి ప్రవర్తన గురించి మొదట ఎన్‌పీఏ అధికారులకు మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు చేశారు. సీసీటీవీ కెమెరాల ఆధారాలతో పాటు అన్ని ఆధారాలు సేకరించాక ఉదయ్ కృష్ణారెడ్డిపై ఆరోపణలు నిజమేనని ప్రివిలేజ్ కమిటీ నిర్ధారించింది. దీంతో తక్షణమే పోలీస్ అకాడమీ నుంచి నుంచి సస్పెండ్ చేస్తూ ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సర్వీస్‌లో జాయినింగ్‌కు సంబంధించి డీవోపీటీ దే తుది నిర్ణయం అని నేషనల్ పోలీస్ అకాడమీ అధికారులు చెబుతున్నారు. ఇదిలావుండగానే ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. ఎర్రగడ్డలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కృష్ణారెడ్డికి చికిత్స అందిస్తున్నారు. ఆదివారం కృష్ణారెడ్డిపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నాడంటూ మరో మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు చేశారు. దీంతో అత్తాపూర్ పోలీసులు కృష్ణారెడ్డిపై కేసు నమోదు చేశారు. ఈ అంశంపై ఎనిమిది రోజుల్లోగా వివరణ ఇవ్వాలంటూ ట్రైనీ ఐపీఎస్‌కు పోలీసులు నోటీసులు కూడా జారీ చేశారు. అయితే ఈ ఘటన అనంతరం సొంతూరుకు వెళ్లిపోయిన కృష్ణారెడ్డి.. ఆదివారం సాయంత్రం మోతీనగర్‌లోని స్నేహితుడి ఇంటికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించాడు. ఇది గమనించి అతన్ని ఎర్రగడ్డలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. కాగా, ఆత్మహత్యకు ముందు తన తప్పేమీ లేదని ఉదయ్ కృష్ణారెడ్డి వాట్సాప్ స్టేటస్ పెట్టడం గమనార్హం. తనతోపాటు శిక్షణ పొందుతున్న తోటి ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఈ ఏడాది జూన్ 23 నుంచి తనను లైంగికంగా వేధిస్తున్నాడని, వాట్సాప్ ద్వారా అసభ్యకర మెసేజ్‌లు పంపి బూతులు తిడుతున్నాడని ఓ మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి రహస్యంగా తన వ్యక్తిగత ప్రైవేట్ వీడియోలను చిత్రీకరించి తీవ్రంగా బెదిరిస్తున్నాడని, ఆ వీడియోలను తన భర్తకు పంపి మానసికంగా వేధించడంతోపాటు వాటిని సోషల్ మీడియాలో పెడతానంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల తనను బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి ప్రైవేట్ భాగాలను తాకుతూ లైంగిక వేధింపులకు పాల్పడటంతోపాటు చంపేందుకు ప్రయత్నించాడని, మెడపై కత్తి పెట్టి ఆ గది నుంచి బయటకు వెళ్లకుండా నిర్బంధించాడని ఆ అధికారి ఆరోపించారు. దీంతో ఉదయ్ కృష్ణారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న అధికారులు.. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా మహిళా ఐపీఎస్ ట్రైనీ చేసిన ఆరోపణలు నిజమని ప్రివిలేజ్ కమిటీ నిర్ధారించింది. ఈ కమిటీ నిర్ణయంతో జాతీయ పోలీస్ అకాడమీ నుంచి ఉదయ్ కృష్ణారెడ్డిని తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. దీంతో మనస్తాపానికి గురైన ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించాడు. దీనికి ముందు తన తప్పేమీ లేదంటూ వాట్సాప్‌లో స్టేటస్ పెట్టాడు. ఇప్పుడు ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. ఆత్మహత్యాయత్నం చేసుకున్న ప్రాంతం నుండి పోలీసులు రెండు పేజీల సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉదయ్ కృష్ణారెడ్డి తనపై వచ్చిన ఆరోపణలన్నింటినీ పూర్తిగా ఖండిస్తూ పలు సంచలన విషయాలను వెల్లడించారు. సదరు మహిళా అధికారితో తనకు జూన్ 2025 నుంచే సత్సంబంధాలు ఉన్నాయని, రిలేషన్ షిప్‌లో ఉన్నామని తెలిపారు. ఆమెకు వివాహమైన తర్వాత కూడా తన గదికి వచ్చి గొడవలు పడేదని ఆరోపించారు. జూలై 9వ తేదీన తన అనుమతి లేకుండా సదరు అధికారిణి తన పట్ల ప్రవర్తించిన తీరును, అందుకు సంబంధించిన ఆధారాలను వీడియోల రూపంలో రికార్డు చేసి, ఆ ఆధారాలను ఆమె భర్త వెంకటేశ్వరన్ ఆర్‌కు పంపినట్లు లేఖలో స్పష్టం చేశారు.

# ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం



మొదటిపేజీ తరువాయి..

ఆయా ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్దిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ. 5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ. 5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు. ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అందజేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తున్నామని పేర్కొన్నారు. అజఖీఇ పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ప్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.

చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారని అన్నారు. ఈ పథకం ఫెయిల్ అయితే విమర్శించాలని కొందరు సంతోషపడ్డారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలకు ఇంటి కల నెరవేర్చాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలా ఇళ్లు కట్టించి ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్రం తమ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఆ లక్ష్యంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం ఓఎఉ ఇళ్లను నిర్మించిందని తెలిపారు. నగరంలో చాలాచోట్ల హౌసింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయని ప్రస్తావించారు. ఎంత విలువైన భూమి అయినా పేదలకు ఇవ్వాలని తాము నిర్ణయించామని చెప్పుకొచ్చారు. పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతోందని స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు. మొదటి విడతలో 16నియోజకవర్గాల్లో 7680 ఎ÷–లాట్లను నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్యూర్ పరిధిలోని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో స్థలం లేని పేదలు కిరాయి ఇళ్లలో ఉంటున్నారని తెలిపారు. అజఖీఇలో పేదలకు తమ ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే పథకాన్ని ప్రారంభించామని వెల్లడించారు. గత ప్రభుత్వం హౌసింగ్ విభాగాన్నే రద్దు చేసిందని చెప్పుకొచ్చారు. తాము దాన్ని పునరుద్ధరించామని అన్నారు. బల్కంపేట ఎల్లమ్మ బోనాల ముందు అజఖీఇలో ఈ పథకం ప్రారంభించామని వెల్లడించారు. మళ్లీ వచ్చే బోనాల నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరును ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సహేతుకంగా వివరించిన నల్గొండ జిల్లా నకిరేకల్ గ్రామానికి చెందిన కొండా నాగరాజుకు లక్ష రూపాయిల నగదు బహుమతిని మంత్రులు అందజేసి సత్కరించారు. ఈ పథకానికి పేరు సూచిస్తే లక్ష నగదు బహుమతిని ఇస్తామని గతంలోనే ప్రకటించారు. ఈ క్రమంలో నాగరాజుని అదృష్టం వరించింది. హైదరాబాద్ ప్రాంతంలోని క్యూర్ పరిధిలో తొలి విడతగా 16 నియోజవర్గాల్లో ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తున్నారు.

# సహకార బ్యాంకులో అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

కుంభకోణం జరిగినట్లు డిపాజిటర్లు వెల్లడించారు. విషయం బయటకు రావడంతో డిపాజిటర్లు ఆందోళనకు దిగారు. తమ డబ్బు కోసం బ్యాంకు ముందు పెద్ద సంఖ్యలో చేరి నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగి భద్రతను పెంచారు. కుంభకోణంలో బాధ్యులైన సీఈవో బల్లమోని యాదయ్య క్లర్క్ సురేందర్‌లపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తమ డిపాజిట్లు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. వారి కష్టార్జితం బ్యాంకులో వేస్తే ఇలా మోసం చేశారని బాధ్యులను అరెస్టు చేసి డబ్బులు రికవరీ చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.బ్యాంక్ చిన్న గోల్కొండ సహకార సంఘం బ్యాంక్ కుంభకోణం విషయంలో నూతన సీఈవో యాదగిరి రెడ్డి స్పందించారు. సహకార సంఘం బ్యాంకులో డిపాజిట్లకు సంబంధించిన అక్రమాలు జరిగినట్లు గుర్తించిన వెంటనే ఈ విషయంపై జిల్లా అధికారి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కుంభకోణంపై పూర్తి నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని యాదగిరిరెడ్డి వివరించారు. బ్యాంకు పారదర్శకత కోసం అన్ని రికార్డులను పరిశీలిస్తున్నామని డిపాజిట్ దారులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. డిపాజిట్ దారులు ఆందోళన చెందవద్దని బ్యాంక్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్‌ఖడ్ మృతి

మొదటిపేజీ తరువాయి..

మృతిపై ఆసుపత్రి సీనియర్ వైద్యుడు మాట్లాడుతూ.. మధ్యాహ్నం 12 గంటల సమయంలో అపస్మారక స్థితిలో ఉన్న అనురాగ్ ధన్‌ఖడ్‌ను తీసుకొచ్చారని అన్నారు. వెంటనే డ్యూటీలో ఉన్న వైద్యులు పరిశీలించగా.. అప్పటికే పల్స్ పడిపోయిందని చెప్పారు. దాదాపు 48



నిమిషాల పాటు సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయిందన్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే ఎలా మృతిచెందారన్నదానిపై స్పష్టత వస్తుందని చెప్పారు. ఉరివేసుకున్న ఆనవాళ్లేమైనా కనిపించాయా? అని విలేకరులు ప్రశ్నించగా.. నివేదిక వచ్చిన తర్వాతే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. మరోవైపు డీజీపీ మృతితో సీనియర్ పోలీసు అధికారులంతా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు చేరుకున్నారు. సంఘటన స్థలిలో ఆధారాలను సేకరించి, మృతికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## డెంగ్యూ వ్యాక్సిన్‌కు భారత్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

పొందిన తొలి డెంగ్యూ వ్యాక్సిన్‌గా ఇది నిలిచింది. దశాబ్దాలుగా దోమల నియంత్రణ, ముందస్తు నిర్ధారణ, సహాయక చికిత్సలకే పరిమితమైన డెంగ్యూ నివారణకు ఇప్పుడు టీకా రూపంలో మరో ప్రభావవంతమైన ఆయుధం అందుబాటులోకి వచ్చినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న డెంగ్యూ కేసుల్లో దాదాపు మూడింట ఒక వంతు భారతదేశంలోనే ఉండడం, గత రెండు దశాబ్దాల్లో దేశంలో డెంగ్యూ కేసులు 11 రెట్లు పెరగడం ఈ ఆమోదానికి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చాయి. ముఖ్యంగా వర్షాకాలంలో అనేక రాష్ట్రాల్లో డెంగ్యూ వ్యాప్తి కారణంగా



ఆసుపత్రులపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో టీకా అందుబాటులోకి రావడం ప్రజారోగ్య వ్యవస్థకు పెద్ద ఊరటగా భావిస్తున్నారు.

ఈ వ్యాక్సిన్ ప్రత్యేకత ఏమిటంటే ఇది నాలుగు రకాల డెంగ్యూ వైరస్ సెరోటైప్‌లు నుంచి రక్షణ కల్పించే టెట్రావాలెంట్ లైవ్–అటెన్యూయేటెడ్ వ్యాక్సిన్. గతంలో డెంగ్యూ సోకిందా లేదా అనే విషయంతో సంబంధం లేకుండా ఈ టీకాను ఇవ్వవచ్చు. అందువల్ల టీకా ముందు ప్రత్యేకంగా డెంగ్యూ పరీక్ష చేయించాల్సిన అవసరం ఉండదు. మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా ఈ వ్యాక్సిన్‌ను అందిస్తారు. డెంగ్యూ ప్రబలంగా ఉన్న ప్రాంతాల్లో 6 నుంచి 16 ఏళ్ల పిల్లలకు దీని వినియోగాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే సిఫార్సు చేసింది. టకేడా తెలిపిన వివరాల ప్రకారం, భారత జనాభాపై నిర్వహించిన ఫేజ్–3 క్లినికల్ అధ్యయనాలు, అంతర్జాతీయ స్థాయి పరీక్షలు, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ కమిటీ సిఫార్సుల ఆధారంగా ఈ ఆమోదం లభించింది. 2022లో అంతర్జాతీయంగా విడుదలైన తర్వాత ఇప్పటివరకు 43 దేశాలు ఈ వ్యాక్సిన్‌కు అనుమతి ఇవ్వగా, ప్రపంచవ్యాప్తంగా 32 మిలియన్లకు పైగా డోసులు పంపిణీ అయ్యాయి. దీర్ఘకాలిక క్లినికల్ డేటా ప్రకారం లక్షణాలతో కూడిన డెంగ్యూ, ఆసుపత్రి చేరికల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ వ్యాక్సిన్ ప్రభావవంతంగా పనిచేస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. భారతదేశంలో వ్యాక్సిన్ ఉత్పత్తిని వేగవంతం చేసేందుకు టకేడా ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్–ఈ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సంవత్సరానికి 50 మిలియన్ డోసుల ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏర్పాటు చేయనుంది. దీంతో దేశీయ అవసరాలతో పాటు ప్రపంచ సరఫరాకు కూడా భారత్ కీలక కేంద్రంగా మారే అవకాశం ఉంది. అయితే వ్యాక్సిన్‌కు నియంత్రణ అనుమతి లభించినప్పటికీ, ధర, ప్రజారోగ్య టీకా కార్యక్రమంలో చేర్చే సమయం, ఏ వయస్సు వారికి ప్రాధాన్యత ఇవ్వాలి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉంటుందా వంటి అంశాలపై ప్రభుత్వం, ప్రజారోగ్య నిపుణులు త్వరలో నిర్ణయాలు తీసుకోనున్నారు. అయినప్పటికీ, ¬ఇఆజుచీ+ూ ఆమోదం డెంగ్యూపై భారతదేశ పోరాటంలో చారిత్రాత్మక ముందడుగుగా వైద్య నిపుణులు అభివర్ణిస్తున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967